APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 09 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 298 | పేజీలు : 12 | వెల : 5/-




**20 నుంచి 22 వరకు బల్కంపేట బోనాలు**

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## ఇంకెన్నాళ్లు కాళేశ్వరంపై కట్టుకథలు

- నీళ్లు లేక రైతులు అవస్థలు పడుతుంటే చోద్యమా
- గోదావరి నీళ్లు ఎత్తిపోయడమే శరణ్యం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఒకపక్క నీళ్లు లేక పల్లెల్లో రైతన్నల కన్నీళ్లు పెట్టుకుంటుంటే.. మరోపక్క మేడిగడ్డ కాడ లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా కిందకు పోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంలో నీరోచక్రవర్తిని మించిపోయి సర్కారు తమాషా చూస్తున్నదని మండిపడ్డారు. కేసీఆర్ మీద కక్షతో రైతన్నలకు శిక్ష వేయడం తగునా అని నిలదీశారు. ఎల్‌నినో పడగ విప్పుతుంటే.. ముప్పు ముంచుకొస్తుంటే ఇంకా రాక్షస రాజకీయ క్రీడలు ఆడుతూ కూర్చుంటారా? ఇంకెన్నాళ్లు కాళేశ్వరం మీద దుష్ప్రచారాలు చేస్తూ కాలక్షేపం చేస్తారు?



ముఖ్యమంత్రికి రైతు ముఖ్యమా? రాజకీయం ముఖ్యమా? అని మండిపడ్డారు. మీ పగలు.. ప్రతీకారాలు ప్రతిపక్షం మీద తీర్చుకోండి, అన్నంపెట్టే రైతును మాత్రం ఆగం చేయకండి అని హితవు పలికారు. కాళేశ్వరంలో నిండుగా నీళ్లు పారుతున్నా మీ పొలాలను ఎండబెతున్న కాంగ్రెస్ కర్కశ పాలన తీరును ప్రశ్నించండి అని తెలంగాణ రైతన్నలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎక్కడా చుక్కనీళ్ల

మిగతా 2వ పేజీలో..

## చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు



- చెరువులు ఎండిపోతున్నా నీళ్లు ఎత్తి పోయడం లేదు
- దేవాదుల ప్రాజెక్టు నుంచి కూడా నీళ్లు ఎత్తి పోయరా
- తుమ్మడిహట్టి వద్ద అనుమతులు అంటే ఆనాడే ఎందుకు కట్టలేదు
- క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన మిమ్ములను ఉరితీసినా పాపం లేదు
- మీడియా సమావేశంలో ఫైర్ అయిన మాజీమంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

గోదావరిలో నీళ్లు ఉన్నా ఎత్తిపోయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ కిందకి వస్తుందని.. మిమ్మల్ని ఉరి తీసినా తప్పు లేదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. గురువు చంద్రబాబుకు దక్షిణ చెల్లించడానికే గోదావరి నీళ్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే సీఎం రేవంత్‌రెడ్డి నీటిని కిందకి వదులు తున్నాడన్నారు. ధర్మసాగర్, రామప్ప చెరువులు ఖాలీగా ఉంటే ఎందుకు నింపడం లేదన్నారు. కాళేశ్వరం కింద ప్రాజెక్టుల్లో నీళ్లు నింపి రైతులకు ఇవ్వాలని ఎందుకు అనుకోవడం లేదన్నారు. ఈ రోజు కూడా సమ్మక్క సాగర్ బ్యారేజీలో 1,08,000 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. దేవాదుల ప్రాజెక్టు అన్ని ఫేజులు కలిపి ఒక్క రోజులో 2,542 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయవచ్చన్నారు. సాధారణంగా దేవాదుల మోటర్లు 71 మీటర్ల నీళ్లు ఉంటే పనిచేస్తాయి, కానీ ఇప్పుడు 75 మీటర్ల నీళ్లు ఉన్నాయి. అంటే నీళ్లు ఉండి కూడా కావాలని ఎత్తిపోయడంలేదని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో సగానికి పైగా మోటార్లు అసలు ఆన్ చేయలేదు. మీ నిర్లక్ష్యం వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 80శాతం చెరువులు ఎండిపోయి ఉన్నాయన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దని నిపుణులు ఎక్కడా

మిగతా 2వ పేజీలో..



### పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న అగ్గి

- ఇరాన్, అమెరికాల మధ్య పరస్పర దాడులు
- అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు
- బహ్రెయిన్, కువైట్‌పై దాడులు

పశ్చిమాసియాలో మళ్లీఅగ్గి రాజుకుంటోంది. పశ్చిమాసియా మరోసారి నిప్పుల కొలిమిగా మారింది. అమెరికా-ఇరాన్ పరస్పర దాడులతో గల్ఫ్ దేశాల్లో సైరన్ల మోత మోగుతోంది. అగ్రరాజ్య దాడు లపై తీవ్రంగా మండిపడ్డ టెహ్రాన్.. ప్రతీకార దాడులు మొదలు పెట్టింది.

2 లో..

### ప్రమాదంలో ఆర్డీఎస్ ఆయకట్టు

- ఎడారిగా మారనున్న పరిస్థితులు
- రాజోలి బండ డైవర్షన్ స్కీమ్‌ను
- పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

2 లో..





### మీ సేవలో యూరియా బుకింగ్

- యూరియా లభ్యత మరింత సరళతరం
- యాప్ తెలియని వారికి సులువైన మార్గం

రాష్ట్రంలోని రైతులకు సబ్సిడీ యూరియా అందుబాటును మరింత సులభతరం చేయటం కోసం ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మీసేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చింది. యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోలేని రైతులు తమ సమీపంలోని మీ సేవ కేంద్రంలో బుకింగ్ చేసుకోవచ్చు.

2 లో..

## తుంగతుర్తి కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు

- మండలాధ్యక్షుల నియామకంపై వ్యతిరేకత
- ఎమ్మెల్యే, వ్యతిరేక వర్గాల పరస్పర దాడులు



**సూర్యాపేట, నీలగిరివార్త :**

జిల్లా కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ వివాదాలు ఒక్కసారిగా బహిర్గతమయ్యాయి. అర్వపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణ ఉద్రిక్తతకు దారి తీసింది. ఛలో గాంధీభవన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీలోని అసంతృప్తి నేతలు పిలుపునిచ్చారు. దీంతో వారిని ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుకున్నారు. ఇరు వర్గాలు రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్నారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపుచేసేందుకు ఇరువర్గాలపై లాఠీఛార్జి చేశారు. సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో ఇటీవల ప్రకటించిన తొమ్మిది మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను మార్చాలంటూ ఎమ్మెల్యే అసంతృప్తి వర్గం నేతలు బుధవారం ఛలో గాంధీభవన్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో అర్వపల్లి చౌరస్తాకు వారి వాహనాలు చేరుకోగానే ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలతో దాడులకు దిగారు. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ దాడుల్లో రెండు కార్ల అద్దాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వారందరినీ చెదరగొట్టినప్పటికీ మరోసారి రాళ్లు, కర్రలతో దాడులు చేసుకుంటూ ఘర్షణ వాతావరణం సృష్టించారు. చివరకు పోలీసులు లాఠీఛార్జి చేసి

మిగతా 2వ పేజీలో..

## గోద్రెజ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్

- ఖమ్మం జిల్లాలో ఏర్పాటుపై సిఎంతో చర్చలు
- రేవంత్‌తో భేటీ అయిన గోద్రెజ్ ప్రతినిధులు
- త్వరలో ప్రారంభానికి చర్చలు



## తాడిచెర్ల-2పై తప్పుడు ప్రకటన

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తప్పుదోవ పట్టించే యత్నం
- 2013 లోనే సింగరేణికి అధికారికంగా కేటాయింపు
- మీడియా సమావేశంలో మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి కాలరీస్‌కు తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను తామే కొత్తగా కేటాయించామని, దానికి సంబంధించిన కొన్ని క్లియరెన్సులు ఇచ్చామని కేంద్ర పెద్దలు ప్రచారం చేసుకోవడంపై మండిపడ్డారు. వాస్తవాలను పూర్తిగా పక్కన పెట్టి, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వేరేలా చిత్రీకరించడం ఎంతమాత్రంకరెక్ట్ కాదని స్పష్టం చేశారు. తాడిచెర్ల-2 బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 2013 లోనే సింగరేణి కాలరీస్‌కు అధికారికంగా కేటాయించిందని గుర్తుచేశారు. పైగా, గిరిజన ప్రాంతాలలో ఉండే బొగ్గు గనులను నిబంధనల ప్రకారం కేవలం ప్రభుత్వ కంపెనీలకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని, అలాంటప్పుడు ఇప్పుడు కొత్తగా మీరేదో అలాట్ చేసినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. సింగరేణికి తాడిచర్ల

మిగతా 2వ పేజీలో..





### ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై దుష్ప్రచారం

- సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి
- బిజెపి నేతలతో కలసి కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దుష్ప్రచారం చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 53లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి కేంద్రం అంగీకారం తెలిపిందని పేర్కొన్నారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో విఫలమైందని ధ్వజమెత్తారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ

మిగతా 2వ పేజీలో..

## గురుకుల విద్యార్థుల ఆరోగ్యం,భద్రతపై అప్రమత్తం

- వర్షాకాల నేపథ్యంలో ప్రత్యేక చర్యలు
- పారదర్శకంగా అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించాలి
- నాణ్యమైన బోధనకు పటిష్ట చర్యలు చేపట్టాలి
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రత, నాణ్యమైన విద్యకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో తాగునీరు, వేడి నీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలపై ప్రత్యేక నిఘా పెట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో విద్యా సంస్థల్లో అడ్మిషన్ల ప్రక్రియ, విద్యా నిర్వహణ, విద్యార్థుల సంక్షేమం, వర్షాకాల



ఏర్పాట్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. గురు కులాల్లో ప్రవేశాల ప్రక్రియ పూర్తిస్థాయి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత విద్యాసంవత్సరంతో పోలిస్తే ఈసారి అడ్మిషన్ల సంఖ్య పెరిగిందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, వసతి, తరగతి గదులు, బోధన సిబ్బంది, వంటశాలల సామర్థ్యాన్ని పెంచాలని

మిగతా 2వ పేజీలో..



### లవర్ కోసం అమెరికాలో హత్య

- భార్యను హతమార్చిన తెలంగాణవాసి
- తన మీదకు రాకుండా పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం
- చివరకు నేరం అంగీకరించిన భర్త

2 లో..

## ఎన్నికలు ఎప్పుడైనా వార్ వన్ సైడే

- ఇప్పటికే బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు
- పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తో సాకారం
- జూరాల, నెట్టంపాడు భూనిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- జోగులాంబ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**జోగులాంబ గద్వాల, నీలగిరివార్త :**

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికల వచ్చినా వార్ వన్ సైడేనని మళ్ళీ అధికారంలోకి వచ్చేది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో జరిగిన అన్ని



ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడంతో పాటు, ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలు అందించారన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామంలో జరిగిన సామూహిక ఇందిరమ్మ ఇండ్ల

మిగతా 2వ పేజీలో..

# ప్రతి ఒక్కరూ ఓటు వివరాలు నమోదు చేయాలి

**ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపు**



**నిజామాబాద్, నీలగిరివార్త :** బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను విధిగా నమోదు చేసుకోవాలనిమాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం తన స్వగ్రామమైన వేల్పూర్‌లో తహసీల్దార్ సమక్షంలో బూత్ లెవల్ అధికారులకు తన వ్యక్తిగత ఓటరు వివరాలను ఆయన స్వయంగా అందజేశారు. ఒక ఫారాన్ని అధికారులకు సమర్పించి, రసీదుగా మరో ఫారాన్ని తన వద్ద ఉంచుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరు భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆర్టీసీ విలీనం చేసే వరకు పోరాటం

**శంకర్ గౌడ్ సంస్మరణ సభలో తలసాని**



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఆర్టీసీలో యూనియన్ ఎన్నికలు ముగిశాకే ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం కార్మికులను మోసం చేయడమేనని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో డ్రైవర్ శంకర్ గౌడ్ సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శంకర్ గౌడ్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం కోసమే శంకర్ బలిదానం జరిగిందని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులలో ఐక్యత లేని కారణంగా ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. శంకర్ గౌడ్ కుమారునికి ఉద్యోగం కల్పించడంలో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.

# గురుకుల విద్యార్థుల ఆరోగ్యం,భద్రతపై అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

మంత్రి సూచించారు. ఎక్కడైనా బోధన సిబ్బంది కొరత ఉంటే సంబంధిత జిల్లా కలెక్టర్ల అనుమతితో నిబంధనల ప్రకారం తాత్కాలిక నియామకాలు చేపట్టి బోధనకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. వర్షాకాలంలో వైరల్ జ్వరాలు, డెంగీ, మలేరియా, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు పెరుగుతుందని, ప్రతి గురుకులంలో ముందస్తు ఆరోగ్య ప్రణాళిక అమలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులకు అవసరమైన వేడినీరు అందుబాటులో ఉంచాలని, తాగు నీరు పరిశుభ్రంగా ఉండేలా నీటి ట్యాంకుల శుభ్రపరిచే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. నీటి నాణ్యతను పరీక్షించి, అవసరమైన చోట వాటర్ ప్యూరిఫైయర్లు, క్లోరినేషన్, ఫిల్టరేషన్ సదుపాయాలను సమర్థంగా వినియోగించాలని చెప్పారు. బాలికల గురుకులాలు, హాస్టళ్లలో మరింతఅప్రమత్తత అవసరమని మంత్రి పేర్కొన్నారు. టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు ప్రతిరోజూ శుభ్రంగా, పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సానిటరీ న్యాప్‌కిన్ల అందుబాటు, డిస్పోజల్ యూనిట్లు, మహిళా ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, అవసరమైన చోట మహిళా కౌన్సెలర్ల సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

# ఎన్నికలు ఎప్పుడైనా వార్ వన్ సైడే

మొదటిపేజీ తరువాయి..

గృహప్రవేశాలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి వారికి ఆత్మీయ చిరు కానుకలను అందించడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. గద్వాల జిల్లా ప్రజలు చూపించిన అభిమానం మరువలేనిదన్నారు. పేదల ఆత్మ గౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇండ్లు.దశాబ్దాల పేదలసొంతింటి కలను ప్రజా ప్రభుత్వంలో సాకారం చేస్తోంది. కుల, మత, రాజకీయాల కతీతంగా పేదలైతే అయితే చాలు ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.జూరాల, నెట్టంపాడు ముంపు భూ నిర్వాసితులకు కూడ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం. రెవెన్యూ శాఖ పరిధిలోని గద్వాల జిల్లా కావాల్సిన ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం.పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ప్రజాప్రభుత్వం అని మంత్రి తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధికి పట్టం

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**




**నాగర్‌కర్నూల్, నీలగిరివార్త :** రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన ఆర్టీసీ బస్ స్టేషన్‌కు మంత్రి పొన్నం శంకుస్థాపన చేశారు.నాగర్‌కర్నూల్- వనపర్తి ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించి, ప్రయాణించారు. జిల్లా రవాణాశాఖ కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు. ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి వసతులను పరిశీలించారు. నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూ స్తున్న ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతో షకరమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిం చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# 20 నుంచి బల్కంపేట బోనాలు

**అమ్మవారి వార్షిక కళ్యాణోత్సవాలపై మంత్రి సురేఖ సమీక్ష**

**హైదరాబాద్, నీలగిరివార్త :** నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధం చేయాలని అధికారులను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. జులై 20 నుంచి 22 వరకు ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణోత్సవాలు జరుగుతాయని వివరించారు. జులై 20 సాయంత్రం ఎదుర్కోలు ఉత్సవంతో ఈ వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు.బల్కంపేట ఎల్లమ్మ దర్శనం అష్టాదశ శక్తిపీఠాల దర్శనంతో సమానమని భక్తుల విశ్వాసం అని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో బోనాల జాతర, కళ్యాణోత్సవ పోస్టర్లను మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జులై 21న వైభవంగా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం జరుగుతుందని మంత్రి కొండా సురేఖ చెప్పారు. జులై 22న సాయంత్రం ఘనంగా రథోత్సవం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

# లవర్ కోసం అమెరికాలో హత్య



- భార్యను హతమార్చిన తెలంగాణవాసి
- పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం
- చివరకు నేరం అంగీకరించిన భర్త

**వాషింగ్టన్, నీలగిరివార్త డెస్క్ :** భార్యను చంపి, గుర్తు తెలియని వారు చేసిన హత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన తెలంగాణ యువకుడిని అమెరికా పోలీసులు అరెస్టు చేశారు. ఇండియాలో ఉన్న తన ప్రేయసి కోసం ఆ యువకుడు తన భార్యను చంపినట్లు తేలింది. దీంతో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. తెలంగాణకు చెందిన నార్నె అవినాష్ (30)కు, రాజిత సబ్బినేని (27)కి ఏడాది క్రితం వివాహమైంది. అవినాష్ అమెరికాలోని వాషింగ్టన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. నూతన దంపతులిద్దరూ అక్కడే ఉంటున్నారు. పెళ్లైన ఆరు నెలలకు.. అంటే గత ఏడాది అక్టోబర్ చివరిలో రాజిత అనుమానాస్పదంగా మరణించింది. తన భార్య బాత్‌రూమ్‌లోకి వెళ్లి తలుపు వేసుకుందని, పిలిచినా పలకడం లేదని అవినాష్ పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే వచ్చి చూడగా, బాత్‌రూమ్ తలుపు వేసి ఉంది. తలుపు పగలగొట్టి చూడగా, రాజిత అక్కడి నేలపై పడిపోయి ఉంది. రాజితను పరీక్షించిన పోలీసులు అప్పటికే ఆమె మరణించినట్లు గుర్తించారు. దీంతో ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరగగా.. అవినాష్ పొంతనలేని సమాధానాలు చెప్పాడు. తను బయటకు వెళ్లొచ్చేసరికి ఆమె బాత్‌రూమ్‌లో లాక్ చేసుకుని ఉందని, వెంటనే పోలీసులకు తెలిపానని విచారణలో చెప్పాడు. కానీ, తన వాదనలో ఎక్కడో తేడా కొట్టడంతో వాషింగ్టన్ పోలీసులు, డిటెక్టివ్స్ అన్ని కోణాల్లో విచారణ జరిపారు. అతడు చెప్పిన సమాధానాలకు, ఘటన జరిగిన విధానాలకు తేడా ఉంది. అలాగే, రాజిత ఊపిరాడకపోవడం వల్ల మరణించిందని, ఆమెను ఎవరో హత్య చేశారని పోస్టుమార్టంలో తేలింది. దీంతో హత్య కోణంలో పోలీసులు విచారించారు. సీసీ కెమెరాల్లో అతడు తప్ప ఆ ఇంట్లోకి ఎవరూ రానట్లు గుర్తించారు. వారిద్దరి ఫోన్‌లను కూడా పరిశీలించారు. ఇలా, పలు రకాలుగా పరిశీలించి, అవినాష్‌ను విచారించగా.. చివరకు అతడే రాజితను హత్య చేసినట్లు అంగీకరించాడు.

# మీ సేవలో యూరియా బుకింగ్

**యాప్ తెలియని వారికి సులువైన మార్గం**



**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్రంలోని రైతులకు సబ్సిడీయూరియా అందుబాటును మరింత సులభతరం చేయటం కోసం ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మీ సేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోలేని రైతులు మీ సేవ కేంద్రాన్ని సందర్శించి, యూరియా బుకింగ్ చేసుకోవచ్చు. మీ సేవ ద్వారా పొందిన బుకింగ్ ఐడి బుకింగ్‌చేసిన తేదీని మినహాయించి 48 గంటల పాటు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. బుకింగ్ గడువు ముగిసేలోపు రైతులు ఎంపిక చేసిన ఎరువుల డీలర్‌ను సంప్రదించి యూరియాను కొనుగోలు చేయాలి. ఓటిపి అందుకోవడానికి రైతులు తమ పట్టాదారు పాస్ బుక్ తో అనుసంధానమైన మొబైల్ నంబర్ యాక్టివ్‌లో ఉండేలా చూసుకోవాలి. కేవలం పదిరూపాయల నామమాత్రపు సేవా రుసుముతో మీసేవ ద్వారా రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.

# ప్రమాదంలో ఆర్డీఎస్ ఆయకట్టు

**రాజోలి బండ డైవర్షన్ స్కీమ్‌ను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు**



**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :** తుంగభద్ర జలాల దోపిడీతో ఆర్డీఎస్ ఆయకట్టు ఎడారిగా మారుతుందని బిఆర్ఎస్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం సొంత జిల్లాకే మొదటగా అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. కొడంగల్‌కు ఎన్వోసి కోసం ఏపీ, కర్ణాటక మిగతా ప్రాజెక్టులకు రేవంత్ ఎన్వోసీ ఇచ్చినట్లు సమాచారం తమకు ఉందని వెల్లడించారు. కర్ణాటకలోని రాజోలి బండ డైవర్షన్ స్కీమ్‌ను బీఆర్ఎస్ నాయకులు బుధవారం పరిశీలించారు. కొడంగల్ లిఫ్ట్ అనేది అనవసరమైన ప్రాజెక్ట్‌అని పేర్కొన్నారు. పనికి రాని ప్రాజెక్ట్ కోసం తెలంగాణ హక్కులను కోల్పోతున్నామని తెలిపారు. శ్రీశైలం వరకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం కండ్లు మూసుకొని కూర్చుందని,మంత్రుల బృందం ఒకసారి వచ్చి చూడాలని, మహబూబ్ నగర్ హక్కులు కాపాడాలని డిమాండ్‌చేశారు.భవిష్యత్తులో తెలంగాణ హక్కుల కోసం పోరాడుతూనే ఉంటామని వివరిం చారు. ఆర్డీఎస్ వద్ద కర్ణాటక, ఏపీ రాష్ట్రాలు తుంగభద్ర జలాల దోపిడీకి చేపట్టిన అక్రమ ప్రాజెక్టులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.

# పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న అగ్గి

**బహ్రెయిన్, కువైట్‌లపై దాడులు**

**టెహ్రాన్, నీలగిరివార్త డెస్క్ :** పశ్చిమాసియాలో మళ్లీ అగ్గి రాజుకుంటోంది. పశ్చిమాసియా మరోసారి నిప్పుల కొలిమిగా మారింది. అమెరికా-ఇరాన్ పరస్పర దాడులతో గల్ఫ్ దేశాల్లో సైరన్ల మోత మోగుతోంది. అగ్రరాజ్య దాడులపై తీవ్రంగా మండిపడ్డ టెహ్రాన్.. ప్రతీకార దాడులు మొదలుపెట్టింది. బహ్రెయిన్, కువైట్‌లో అమెరికాకు చెందిన 85 సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు ప్రయోగించింది. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై దాడులకు ప్రతిస్పందనగా.. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. దీనిపై ఐఆర్‌జీసీ తీవ్రంగా స్పందించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అగ్రరాజ్యం ఉల్లంఘించిందని ఆరోపించింది. దీనికి తాము కూడా ప్రతీకారం తీర్చుకుంటామని, అందుకే ఈ తాజా ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించింది. బహ్రెయిన్ లోని యూఎస్ ఫిఫ్త్ ఫ్లీట్, కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్ బేస్ సహా అగ్రరాజ్యానికి చెందిన 85 కీలక మిలిటరీ స్థావరాలను టా÷-గ్గ÷ట్ చేసినట్లు పేర్కొంది. వాటిపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిపింది. బుషెహర్‌లో అమెరికా అత్యాధునిక డ్రోన్ ఎంక్యూ-9ను కూల్చినట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది.

# ఇంకెన్నాళ్లు కాళేశ్వరంపై కట్టుకథలు

మొదటిపేజీ తరువాయి..

లేని కాలంలోనూ.. కాళేశ్వరమే ప్రాణెళిశ్వరమై కాపాడుతుందని అర్థం చేసుకోవాలన్నారు. వాన లేక.. ఎవుసం జరగక అన్నదాత అల్లాడుతుంటే ప్రభుత్వానికి పాపం అనిపించడం లేదా? కాళేశ్వరం దగ్గర పరవళ్లు తొక్కుతున్న గోదావరి జలాలను ఎత్తిపోసి..గోస తీర్చాలన్న సోయి కలగట్లేదా?అని సీఎం రేవంత్‌రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. లోటు వర్షపాతంతో నాట్లు పడట్లేదు.. విత్తనాలు వేయట్లేదు.. పంటలు సాగుచేసే పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వమేమో ఏమీ పట్టించుకోకుండా దున్నపోతు మీద వానపడ్డట్టే వ్యవహరిస్తున్నదని తెలిపారు. కన్నెపల్లి పంప్ హౌజ్ మోటర్లను నడిపించి.. కరువు రాకుండా కాపాడు కోవాలన్న బుద్ధి ఎందుకు లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

చెప్పలేదని.. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ నిర్మించేందుకు అనుకూలంగానే ఉందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు స్పష్టం చేశారు. మేడిగడ్డ నుండి 160టీఎంసీల నీళ్లు మిడ్ మానేరు తీసుకువెళ్లేందుకు పరిస్థితులు అనుకూలిస్తాయా లేదా అన్న దాని గురించి మా కమిటీ వేశారని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్‌కు కూడా ఈ రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు అన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొచ్చు కానీ నేరుగా మిడ్ మానేరుకు నీరు తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆనాడు కమిటీ చెప్పింది. కమిటీ సూచనల మేరకు నేరుగా నీళ్లు తరలించే ప్రతిపాదనను బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపసంహరించుకుందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ పీసీ ఘోష్ కమిషన్‌కు నివేదిక ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మేము చెప్పినట్టే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని అఫిడవిట్ రూపంలో పీసీ ఘోష్ కమిషన్‌కు రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ తెలిపింది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ రిపోర్టు పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మేడిగడ్డ దగ్గర చిన్న రబ్బర్ డ్యామ్ వేసి మోటార్లు ఆన్ చేసి కాళేశ్వరం నీళ్లు వాడుకోవచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంజనీర్లు ఒక రిపోర్ట్ ఇచ్చారని.. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీకు చిత్తశుద్ధి ఉంటే ఆ రిపోర్ట్ బయట పెట్టాలని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆ రిపోర్ట్ ఇచ్చిన వారం రోజుల్లోనే ట్రాన్స్‌ఫర్ చేసి పోస్టింగ్ ఇవ్వకుండా రిటైర్ చేశారు. మీకు కాళేశ్వరం అంటే అంత పగా, ప్రతీకారం ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్ఏ సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు.

# యూట్యూబ్ చూసి వైన్ తయారీ

**దాడిచేసి పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు**

**హైదరాబాద్, నీలగిరివార్త :** ఇంట్లోనే అక్రమంగా వైన్ తయారు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. యూట్యూబ్ వేదికగా వైన్ తయారీ నేర్చుకుని, ఇంట్లోనే అక్రమంగా వైన్ తయారు చేస్తున్న ఓ వృద్ధుడి గుట్టును మల్కాజ్‌గిరి డీటీఎఫ్ పోలీసులు రట్టు చేశారు. వృద్దాప్యంలో స్వయం ఉపాధి మార్గం అన్వేషించే క్రమంలో ఈ అక్రమ దందాకు తెర లేపిన ఆంటోనీ పీటర్ అనే వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. నిందితుడు ఆంటోనీ పీటర్ గత ఏడాది కాలంగా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఏడు రకాల ఫ్లేవర్లలో వైన్ తయారు చేస్తూ, 750ఎంఎల్ బాటిల్‌ను రూ.300 చొప్పున విక్రయిస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నట్లు డీటీఎఫ్ సీఐ వెల్లడించారు. గ్రేప్స్ (ద్రాక్ష), పైనాపిల్,జామ, మోసంబి, సపోటా, బనానాలతో పాటు ఆఖరికి తమలపాకు ఫ్లేవర్‌తో కూడా ఇతడు వైన్ తయారు చేస్తుండటం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా ల్యాబ్ పరీక్షలు లేకుండా తయారు చేసిన వైన్‌ను నిందితుడు నేరేడ్‌మెట్, సికింద్రాబాద్, కాప్రా పరిసర ప్రాంతాల్లోని కస్టమర్లకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ ఆకస్మిక దాడిలో అధికారులు నిందితుడి వద్ద నుంచి సుమారు 377.7 లీటర్ల వైన్‌ను, దాన్ని ప్యాక్ చేయడానికి సిద్ధంగా ఉంచిన 502 ఖాళీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఈ అక్రమ వైన్ నిల్వల విలువ మార్కెట్లో సుమారు రూ. 1.50 లక్షల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

# గోద్రెజ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్

- రేవంత్‌తో గోద్రెజ్ ప్రతినిధులు భేటీ

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానుంది. కమ్మం జిల్లాలో ఏర్పాటు కానున్న దీనిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంసీఆం "హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్( కార్పొరేట్ వ్యవహారాలు) రాకేశ్‌స్వామి, గోద్రెజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి బుధవారం కలిశారు. గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపైన సీఎం చర్చించారు. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, ఆర్ అండ్ డీ కేంద్రం,సీడ్ గార్డెన్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమిని గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. సీడ్ గార్డెన్ కోసం అదనంగా 40 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని సంస్థ కోరింది. ప్రాసెసింగ్ మిల్ కోసం రోడ్డును విస్తరించాలని సంస్థ ప్రతినిధులు కోరారు.

# తుంగతుర్తి కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితినిఅదుపులోకి తీసుకొచ్చారు. ఇరు వర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అనంతరం హైదరాబాద్ గాంధీ భవన్ ముందు ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే పెత్తనంపై నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే సామేలుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# తాడిచెర్ల-2పై తప్పుడు ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తు చేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎమ్‌బీఆర్ యాక్ట్ రాకముందే ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి బ్లాక్ 3, కోయగూడెం బ్లాక్3కు టెండర్ వేశారని అన్నారు. బీఆర్ఎస్ బినామీలు ఆక్షన్‌లో పాల్గొని వాటిని దక్కించుకున్నారన్నారు. ఇన్నాళ్లూ సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ లీజుకు ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. గోదావరి పరిసరాల్లోని కోల్ బ్లాక్స్ అన్నింటినీ సింగరేణికి కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై దుష్ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీలో కలిశారు. ధాన్యం కొనుగోళ్లు, బియ్యం సేకరణ అంశాలపై కేంద్ర మంత్రికి బీజేపీ నేతలు విజ్ఞాపనపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. తాము చేపట్టిన రైతుగోస ఉద్యమం తర్వాత ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసిందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైస్ మిల్లుల్లో మిల్లింగ్ వేగవంతంచేసి ఈఅఎకి బియ్యాన్ని పంపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు, మిల్లింగ్‌లో సరైన విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని సూచించారు. ఖరీఫ్ 2024-25లో 36లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరిస్తే ఈరోజు వరకు 14శాతం బియ్యం కూడా ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. 2024-26 ఖరీఫ్ సీజన్‌లోని బియ్యం ఇంకా ఈఅఎకి చేరలేదని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇదేవిధంగా వ్యవహారిం చారని చెప్పుకొచ్చారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ఔఅఆఅ ద్వారా రాష్ట్రాలకు కేంద్రం రుణాలు ఇస్తోందని వివరించారు. 2024-26లో రూ.37 వేల కోట్లు రాష్ట్రానికి రుణాలు ఇచ్చామని వెల్లడించారు. 2026-27లో కూడా సుమారు రూ.23 వేల కోట్లు రుణాలు ఇచ్చామని తెలిపారు. ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ధర్నా చేయాలని.. వాస్తవాలు చెబుతామని అన్నారు. కేంద్రం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# దేవరకొండలో ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త



మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని, బుధవారం దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.?మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ గౌడ్ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పి ంచారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సురేష్ గౌడ్ మాట్లాడుతూ వైఎస్సార్ ఒక గొప్ప నాయకుడు, ప్రజల గుండెల్లో నిలిచిన నేత. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. రైతులు, పేదలు, మహిళల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది," అని కొనియాడారు.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నేపల్లి వద్ద మోటార్లను ఆన్ చేసి ఎస్ఆర్ ఎస్పీ కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేయాలి ఎస్ ఏ రజాక్

మద్దిరాల నీలగిరి వార్త జూలై 9

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో బుధవారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు మద్దిరాల మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ ఆధ్వర్యంలో వినూత్నంగా ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువలో కన్నేపల్లి వద్ద మోటార్లను ఆన్ చేసి గోదావరి జలాలను తుంగతుర్తి నియోజకవర్గానికి విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ వినూత్నంగా ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వడ్డానం మధుసూదన్ మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి గ్రామ సర్పంచ్ రాంపాక నాగరాజు జిలకర చంద్రమౌళి మరియు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సర్ గణనలో సహకరించాలి.. రాజకీయ పార్టీలకు తహసీల్దార్ పిలుపు

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జులై 8:

మండలంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) గణన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని గట్టుప్పల్ తహసీల్దార్ కె. రాములు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల్లో సర్ గణన ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను వేగవంతం చేసి వారం రోజుల్లో పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్రతి అర్హ ఓటరు వివరాలు నమోదు అయ్యేలా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సమావేశంలో గట్టుప్పల సర్పంచ్ నామని జగన్నాథం, వెల్మ కన్నె సర్పంచ్ రావుల స్వప్న రమేష్, కమ్మగూడెం ఉపసర్పంచ్ వీరేష్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచకట్ల సుభాష్, జీపీఓ వీరస్వామి, ఎమ్మార్ఐ శ్రీజన్, నరసింహ, ప్రశాంత్ తదితర అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు



# దేవరకొండ చేనేత సహకార సంఘం ఆఫీస్ బేరర్ల ఎన్నిక వాయిదా

దేవరకొండ నీలగిరి వార్త



నల్గొండ జిల్లా దేవరకొండ చేనేత సహకార సంఘం కార్యవర్గ కమిటీ ఆఫీస్ బేరర్ల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి) ఎన్నిక వాయిదా పడింది. బుధవారం (08-07-2026) ఉదయం 11:00 గంటలకు నూతన ఆఫీస్ బేరర్లను ఎన్నుకునేందుకు ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అయితే, ఈ పదవుల కొరకు ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని అధికారులు ప్రకటించారు. దీనికి తోడు, మొత్తం కార్యవర్గ సభ్యులలో కేవలం ముగ్గురు (3) సభ్యులు మాత్రమే ఈ సమావేశానికి హాజరయ్యారు. మిగిలిన సభ్యులు గైర్హాజరు కావడంతో కోరం లేక, ఎన్నిక ప్రక్రియను నిర్వహించడం సాధ్యం కాలేదు.రేపటికి వాయిదా:కార్యవర్గ సభ్యుల హాజరు శాత తక్కువగా ఉండటం, నామినేషన్లు రాకపోవడంతో ఆఫీస్ బేరర్ల ఎన్నికను ఈ నెల 09-07-2026 (గురువారం) ఉదయం 10:00 గంటలకు వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాయిదా సమావేశానికి పాలక వర్గ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

# దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో ప్రత్యేక సమ్మతి సవరణ

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం.

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం ఎన్నికల ప్రత్యేక సమ్మతి సవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దేవరకొండ ఈఆర్ఓ మరియు ఆర్డీఓ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా జరగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా :ఫారాల పూరణ కొత్త ఓటర్ల నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించిన ఫారాలను ఏ విధంగా నింపాలి అనే అంశంపై వివరించారు.
డిజిటలైజేషన్ ప్రక్రియ: ఓటర్ల సమాచార సేకరణలో డిజిటలైజేషన్ ప్రాధాన్యతను, ఆన్లైన్ నమోదు ప్రక్రియను వివరించారు.
మ్యాపింగ్: పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ గురించి అవగాహన కల్పించారు.ఓటర్ల జాబితా తయారీలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో కీలకమని, తప్పులు లేని ఓటర్ల



జాబితా తయారీకి ప్రతినిధులందరూ సహకరించాలని ఆర్డీఓ కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు నివాళి అర్పించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





తాండూరు, జూన్ 8

వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నివాళి అర్పించారు. బుధవారం తాండూర్ పట్టణంలో రాజీవ్ , ఇందిరమ్మ కాలనీలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలో పాల్గొని,దివంగత నేత వైఎస్ఆర్కు ఘన నివాళి అర్పించారు. అనంతరం రైతు ఖాతాలో రైతు భరోసా పథకంలో భాగంగా ఎకరాకు రూ.6000 పంట పెట్టుబడి సహాయం అందించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్లకు పాలాభిషేకం చేసి తాండూర్ రైతుల తరుపున ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ధారసింగ్,పట్టణ అధ్యక్షులు నాగరాజు,మున్సిపల్ చైర్ పర్సన్ నీరజబాల్ రెడ్డి,మర్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింహులు తోపాటు కౌన్సిలర్స్,మాజీ కౌన్సిలర్స్,వార్డ్ ఇంచార్జులు, పలువురు సీనియర్ నాయకులు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తి పారదర్శకత : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**ఎల్-1 అర్హులకే గృహాల మంజూరు**

**45 రోజుల్లో నిర్మాణం ప్రారంభించాలిలి**

**ఎల్-2లో భూమి ఉంటే ఎల్-1లోకి అవకాశం**

**ప్రతి సోమవారం బిల్లుల విడుదల**

**బెస్మెంట్ 600 చదరపు అడుగుల నిబంధన తప్పనిసరి,స్లాబ్ ఏరియా 750 చదరపు ఫీట్ లక మించరాదు**

**గుడిసె కుటుంబాలకు తొలి ప్రాధాన్యం**

**రామగుండం నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

నీలగిరి వార్త, గోదావరిఖని :

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఆన్‌లైన్ విధానంలోనే జరుగుతోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం ఎన్‌టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రామగుండం నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన దరఖాస్తులను ప్రభుత్వం కంప్యూటర్ ఆధారిత విధానంలో ఎల్-1, ఎల్-2, ఎల్-3 కేటగిరీలుగా విభజించిం దన్నారు. ఇంటి స్థలం ఉండి ఇందిరమ్మ గృహానికి అర్హులైన వారు ఎల్-1 జాబితాలో ఉంటారని తెలిపారు. ఇంది రమ్మ కమిటీ సిఫారసు చేసిన ఎల్-1 దరఖాస్తులను మున్సిపల్ కమిషనర్ లాగిన్ ద్వారా గెజిటెడ్ అధికారులు పరిశీలిస్తారని, అర్హత నిర్ధారణ అనంతరం మున్సిపల్ కమిషనర్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు చేరుతాయని తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే మంజూరు ఉత్తర్వులు జారీ అవుతాయని, మొత్తం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఆన్‌లైన్ లోనే జరుగుతుందని స్పష్టం చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటివరకు ఎల్-1 జాబితాలోని 449 మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అయితే వారిలో కేవలం 184 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారం భించారని తెలిపారు. ధర్మారం ప్రాంతంలో నిర్మాణాలు వేగంగా కొనసా గుతుండగా, రామగుండం ప్రాంతంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. మంజూరైన లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఇల్లు మంజూరైన 45 రోజులలోపు నిర్మాణం ప్రారంభించకపోతే మంజూరును రద్దు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే రద్దు చేసే ముందు సంబంధిత ప్రజాప్రతినిధులు లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసు కోవాలని, అనంతరం కూడా నిర్మాణం ప్రారంభించకపోతే ఆ ఇళ్లను రద్దు చేసి ఇతర అర్హులైన వారికి కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ బిల్లులు ప్రతి సోమవారం క్రమం తప్పకుండా విడుదల అవుతున్నాయని, లబ్ధిదారులు నిర్మాణ పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే దానికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ధర్మారం ప్రాంతంలో మంజూరైన సుమారు 500 ఇళ్లలో కేవలం ఏడు మినహా మిగిలిన వారంతా నిర్మాణాలు ప్రారంభించారని, రామగుండం ప్రాంతంలో మాత్రం నిర్మాణ పురోగతి చాలా తక్కువగా ఉందన్నారు. ఇటీవల ప్రజాప్రతినిధుల ద్వారా అందిన 1,312 మంది లబ్ధిదారుల జాబితాలో విచారణ అనంతరం 607 మంది ఎల్-1 కేటగిరీలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం వారి దరఖాస్తులు గెజిటెడ్ అధికారుల లాగిన్‌లో పరిశీలనలో ఉన్నాయని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. మరో 700 మంది ఎల్-2 కేటగిరీలో ఉన్నారని, వీరికి ప్రస్తుతం ఇంటి స్థలం లేదన్నారు. అయితే ఇంటి స్థలం ఉన్నట్లు సంబంధిత పత్రాలు సమర్పిస్తే వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్హత నిర్ధారించిన అనంతరం ఎల్-1 కేటగిరీకి మార్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ఎల్-3 కేటగిరీలో గతంలో ప్రభుత్వ గృహ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు ఉంటారని తెలిపారు. 2014కు ముందు ఇందిరమ్మ ఇళ్లు మంజూరై నిర్మాణం పూర్తికాని కుటుంబాలకు ప్రభుత్వం మరోసారి సహాయం అందించాలని నిర్ణయిం చిందన్నారు. బేస్‌మెంట్ స్థాయి వరకు మాత్రమే నిర్మాణం చేపట్టిన వారికి అక్కడి నుంచి నిర్మాణం పూర్తి చేసు కునేందుకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ గతంలో దరఖాస్తు చేసుకోని కుటుంబాలు మున్సిపాలిటీలోని ప్రజాపాలన కేంద్రాల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆ దరఖాస్తులను హైదరాబాద్‌లో 360 డిగ్రీల పరిశీలన అనంతరం అర్హత నిర్ధారించి జిల్లాకు పంపిస్తారని, తర్వాత సాధారణ విధానంలో మంజూరు ప్రక్రియ కొన సాగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బేస్మెంట్ 600 చదరపు అడుగులకు మించరాదని, స్లాబ్ ఏరియా 750 ఫీట్ లకు మించి కట్టకూడదని, అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణం చేపడితే కంప్యూటర్ ద్వారా బిల్లులు ఆమోదం పొందవని స్పష్టం చేశారు. మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే ఉండడంతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజాపాలనలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు తొలి ప్రాధాన్యతనిస్తూ గుడిసెలు లేని సమాజం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ట్రాన్స్‌జెండర్లు సహా వివిధ వర్గాలకు చెందిన సుమారు 500 కుటుంబాలకు ప్రభుత్వం భూ పట్టాలు ఇవ్వగా, వారిలో 27 మంది ఎల్-1 కింద, 190 మంది గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, మరో 270 మంది ఇంకా దరఖాస్తు చేయలేదన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, తహసిల్దార్ రవీందర్ రావు, కార్పొరేటర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో ఆర్‌టీఏ ప్రత్యేక తనిఖీలు

**ఈ నెల (జులై) 30లోపు రహదారి పన్ను చెల్లించండి**

**లేదంటే కేసులు, భారీ జరిమానాలు, వాహనాల స్వాధీనం తప్పదు**

**పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు**

**మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపైనా కేసులు నమోదు చేస్తాం జిల్లా రవాణా అధికారి శంకర్ నాయక్**

మహబూబాబాద్, ప్రతినిధి (జూలై 7)

నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల వాహనాలపై ప్రత్యేక తనిఖీలు ముమ్మరం చేయనున్నట్లు జిల్లా రవాణా అధికారి శంకర్ నాయక్ తెలిపారు. రవాణా శాఖ నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో నమోదైన ఆటోరిక్షాలు, సరుకు రవాణా వాహనాలు, ప్రయాణికుల వాహనాలు, పాఠశాల బస్సులు, వాణిజ్య ట్రాక్టర్లు, ట్రాక్టర్‌కు అనుసంధానం చేసే సరుకు బండ్లు (ట్రైలర్లు) తదితర వాహనాల యజమానులు గత మూడు నెలలకు సంబంధించిన రహదారి పన్నును ఈ నెల 30వ తేదీలోపు తప్పనిసరిగా చెల్లించాలని సూచించారు. పన్ను చెల్లించని వాహనాలను ప్రత్యేక తనిఖీల్లో గుర్తించి భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే వాహనాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన సామర్థ్య ధ్రువీకరణ పత్రం, అనుమతి పత్రం, బీమా పత్రం, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రం, వాహనం నడిపే అనుమతి పత్రం ఎల్లప్పుడూ చెల్లుబాటులో ఉండాలని తెలిపారు. తనిఖీల్లో ఈ పత్రాలు లేకపోయినా లేదా గడువు ముగిసినా కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వ్యవసాయ అవసరాలకు నమోదు చేసిన ట్రాక్టర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వాణిజ్య ట్రాక్టర్లు, ట్రాక్టర్‌కు అనుసంధానం చేసే సరుకు బండ్లు, కంప్రెసర్లు, రోటావేటర్లు అమర్చిన వాహనాలు కూడా రహదారి పన్ను చెల్లించి, అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. అలాగే పాఠశాల బస్సుల యజమానులు కూడా అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. కొత్తగా కొనుగోలు చేసిన ప్రతి వాహనాన్ని తాత్కాలిక నమోదు గడువు ముగియకముందే శాశ్వతంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. వాహనం నడిపే అనుమతి పత్రం లేని వ్యక్తులకు, ముఖ్యంగా మైనర్లకు వాహనాలు అప్పగించే యజమానులపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారి పన్నును సమీపంలోని ప్రజా సేవా కేంద్రాలు, ఇతర ఆన్‌లైన్ సేవా కేంద్రాలు లేదా మొబైల్ ఫోన్ ద్వారా సులభంగా చెల్లించవచ్చని సూచిస్తూ, వాహన యజమానులందరూ పన్నులు సకాలంలో



చెల్లించి, అన్ని చెల్లుబాటులో ఉన్న పత్రాలనూ మరియు వ్యక్తిగత లైసెన్సులు, వాహనాలతో పాటు మీవద్ద ఉంచుకోవాలని, వాహనాల డ్రైవింగ్ చేసేటప్పుడు సిట్ బెల్టు , 2 చక్రాల వాహనదారులు హెల్మెట్ ధరించి, రవాణా శాఖ నిబంధనలను పాటించడం ద్వారా జరిమానాలు, చట్టపరమైన చర్యలను నివారించాలని సూచిస్తూ, ప్రజలకు జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ ఒక ప్రకటన ద్వారా తెలియ పరచడం జరిగింది.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన గంగాధర సర్పంచ్ కాంటెస్ట్ అభ్యర్థి చిరుత మంగ రమేష్

నీలగిరి వార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ కాంటెస్ట్ అభ్యర్థి చిరుత మంగ రమేష్ తన అనుచరులతో కలిసి బుధవారం చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా గంగాధర ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తామని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి మూడు రోల్ మోడల్ గా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్,సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, తోట కరుణాకర్ ,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు ముద్దం నగేష్,సర్పంచ్ రేండ్ల శ్రీనివాస్,వేముల భాస్కర్,పడాల రాజన్న,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు,కాంగ్రెస్ నాయకులు సాగి అజయ్ రావు, వేముల అంజి,కర్ర బాపురెడ్డి,కంకణాల రాజగోపాల్ రెడ్డి, బుర్గు గంగన్న శంకరయ్య, చిదం శ్రీధర్,గంగినేని నవీన్,గడ్డం జానీ దాతు అంజి,తాళ్ల శ్రీనివాస్,జారతి సత్తయ్య , దూలం అంజయ్య,ఐలయ్య,సంపత్,కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.



# బూరుగుపల్లి గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలనపై గ్రామస్తులతో తీర్మానం






**--ప్లాసిక్ వాడిన వినియోగించిన జరిమానా గ్రామ పంచాయతీ తీర్మానం**

**--అభివృద్ధి దిశగా పాటుపడుతున్న సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్**

నీలగిరి వార్త

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో ప్లాస్టిక్ వాడడాన్ని నిషేధించాలని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వాడటం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించి గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ పలు తీర్మానాలను చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడంలో భాగంగా కఠిన నిబంధనలను ప్రకటించారు. గ్రామంలో వివిధ వ్యాపార దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లో వస్తువులు ఇచ్చిన వారికి అవి వాడిన వారికి కూడా 500 500 రూపాయలు జరిమానా విధిస్తామని తీర్మానం చేసినట్లు సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామంలో దాదాపు 2500 మంది ప్రజలు నివసిస్తున్నారని బూరుగుపల్లి గ్రామానికి చుట్టుపక్కల 10 గ్రామాలు ఉంటాయని తెలంగాణలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 5 రోడ్ల కూడలి వుంటుందని మా గ్రామంలో దాదాపు 20 చికెన్ సెంటర్లు,5 మటన్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. గతంలో చికెన్ సెంటర్లు, మటన్ సెంటర్ల నుండి వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడ వేస్తుండే వారని దాని వ్యర్థాలతో దుర్వాసనతో పాటు కుక్కలు కూడా రోగాల బారిన పడి ప్రజలని ప్రజలను ఇబ్బంది పెట్టేవని దానికోసం వినూత్న ఆలోచన చేసి గ్రామ పొలిమేరలో ఒక్క పెద్ద గుంత తవ్వియ్యడం జరిగిందని ఆ వ్యర్థాలు దాంట్లోనే వేయాలి అని తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు అందరు సహకరించి ఆ వ్యర్థాలు ఆ గుంతలో వేస్తున్నారని తెలిపారు. ఆ వ్యర్థాలు ఒక్క నెల లో మట్టిగా మారుతుంది ఇది మా గ్రామ పంచాయతీ విజయంగా భావిస్తున్నామని ఆనందం వ్యక్తం చేసారు. ప్రపంచాన్ని పీడిస్తున్న క్యాన్సర్ నివారణ కోసం మరియు పర్యావరణానికి హాని చేస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్థానంలో బయో డిగ్రేడీబుల్ కవర్స్ ప్రతి అందుబాటులో ఉండాలని తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. మెల్ల మెల్లగా ప్రజలు బయో డిగ్రెడిబుల్ కవర్స్ లీఫ్ ప్లేట్స్ భోజనం ఏర్పాటు చేస్తున్నారని వనమహోత్సవంలో భాగంగ గౌడ సంఘం ఉపాధి కోసం 2వేల ఈత వనం పెట్టడం జరిగిందని తెలిపారు. తడి,పొడి, శానిటరీ, బయో వ్యర్థాల గురించి స్కూల్ పిల్లలకే కాకుండ ప్రజలకి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. తడి చెత్త తో ఎరువు తయారు చేశామని రైతులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు చేపడుతున్నామని తెలిపారు. మా గ్రామానికి ఎప్పుడు సహాయం అందిస్తున్న ఎంపిడివో రాము దమ్మని గారికి వివిధ శాఖల మండల అధికారులకు, గ్రామంలో అభివృద్ధికి ఎలాంటి తీర్మానం చేసిన అందుకు సహకరిస్తున్న గ్రామ పంచాయతీ పాలకవర్గం, సిబ్బందికి, గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# అనుమానాస్పద మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలి.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

నీలగిరి వార్త

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రబాబు కాలనీలో నివాసముంటున్న ఎల్లపూల రమణమ్మ (65) తన నివాసంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సంఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానికుల సమాచారంతో మృతురాలి కుమారుడు ఇంటికి వచ్చి చూడగా, రమణమ్మ మంచంపై మృతి చెంది ఉండగా, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చెవికమ్మలు, సుమారు ఐదు తులాల బంగారు గాజులు కనిపించకపోవడంతో అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సంఘటన స్థలం, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, మృతురాలి కుమారుడితో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరిపైనైనా అనుమానం ఉన్నా, లేదా ఘటనకు సంబంధించిన ఏదైనా కీలక సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి, నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి నుంచి కేసు దర్యాప్తు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారించాలని, కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సేకరించి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని,ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులను త్వరితగతిన పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు.





# విద్యుత్ శాఖలో "ప్రైవేట్ ఉద్యోగి" రాజ్యమేలుతున్నాడా..?

**రాజకీయ పార్టీ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌గా ఉంటూ...**

**అదనపు వసూళ్లు...? బెదిరింపులు....? రాజకీయ అండతో ఇష్టారాజ్యమా..?**

**అధికారిక ఉద్యోగి కాకుండానే వినియోగదారులపై పెత్తనం..? డీడీ పేరుతో అదనపు వసూళ్ల ఆరోపణలు**

**బిల్లు తగ్గిస్తానంటూ నగదు వసూలు చేస్తున్నాడనే ఫిర్యాదులు**

**అధికారిక ఉద్యోగి కాకపోయినా విద్యుత్ శాఖ ప్రతినిధిలా వ్యవహరిస్తున్నాడా..?**

**కరెంటోళ్ల ప్రైవేట్ దందా..**

నీలగిరి వార్త

మునగాల సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్నట్లు చెప్పుకునే ఒక వ్యక్తి, కోదాడ పట్టణంలోని 31వ వార్డులో లైన్ మేన్ కు అసిస్టెంట్ గా వ్యవహరిస్తూ విద్యుత్ వినియోగదారులతో నేరుగా సంబంధాలు కొనసాగిస్తూ అక్రమ వసూళ్లకు పాలుపడుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగిలా ఆదేశాలు ఇవ్వడం, వినియోగదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేయడం, ప్రశ్నించిన వారిని బెదిరించడం వంటి ఆరోపణలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

**డీడీకి అదనపు డబ్బులా..?**

ఒక ఎలక్ట్రిక్ వాహనదారుడి నుంచి డీడీ ప్రక్రియ కోసం అధికారిక రుసుములకు అదనంగా నగదు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయిఖ ద్వారా జరిగే సేవలకు వ్యక్తిగతంగా డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు నిబంధనలకు అనుగుణమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**రాజకీయ అండతో ధైర్యమా..?**

ఒక రాజకీయ నాయకుడి వాట్సాప్ గ్రూప్‌కు అడ్మిన్‌గా ఉంటూ, తనకు రాజకీయ అండదండలు ఉన్నాయని చెబుతూ వినియోగదారులపై ప్రభావం చూపుతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇతను ఆ వార్డులో ఎన్నికల సమయంలో తిరిగి ఉన్నందున ఓటర్లకు సంక్షేమ పథకాలు ఇప్పిసామని చెపుతూ పైరవీలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**శాఖ అధికారుల మౌనం ఎందుకు....?**

ఆ వ్యక్తిని విద్యుత్ శాఖ సిబ్బందే శాశ్వత ఉద్యోగిలా ప్రజలకు పరిచయం చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇది నిజమైతే, అతనికి అధికారిక బాధ్యతలు ఎవరు అప్పగించారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు....

1. ఇతని అసలు ఉద్యోగం ఎక్కడ ఉంది?
2. కోదాడ విద్యుత్ శాఖలో పనిచేయడానికి అధికారిక ఉత్తర్వులు ఎవరు జారీ చేశారు?
3. ఇతనికి జీతం ఎవరు చెల్లిస్తున్నారు?
4. ఇతను ఏ అధికారికి రిపోర్ట్ చేస్తాడు?
5. వినియోగదారుల నుంచి డబ్బులు వసూలు చేసే అధికారం ఇతనికి ఉందా?
6. అధికారిక రసీదులు ఎందుకు ఇవ్వడం లేదనే ఆరోపణలపై శాఖ ఏమంటుంది?
7. డీడీ, బిల్లు సవరణల పేరుతో తీసుకున్నట్లు చెప్పబడుతున్న నగదు ఎక్కడికి వెళ్తోంది?
8. విద్యుత్ శాఖ అధికారులు ఇతనిని అధికారిక ప్రతినిధిగా ఎందుకు పరిచయం చేస్తున్నారు?
9. ఈ వ్యవహారంపై విజిలెన్స్ లేదా ఉన్నతాధికారులు విచారణ చేపడతారా?
10. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

ఈ వ్యవహారంపై విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్, డివిజనల్ అధికారులు, విజిలెన్స్ విభాగం స్వతంత్ర విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని వినియోగదారులు కోరుతున్నారు. అధికారిక హోదా లేకుండా ఎవరైనా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు తేలితే, సంబంధిత వారిపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

నవాబుపేట మండల నూతన సర్పంచ్ ల అధ్యక్షుడు కొండల్ యాదవ్ కు

## శుభాకాంక్షలు తెలిపిన నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు.మీనేపల్లి శివప్రసాద్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబు పేట్ మండల నూతన మండల సర్పంచ్ ల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు శివప్రసాద్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు నుంచి పార్టీలో ఎంతో కష్టపడి పని చేసిన కొండల్ అన్నకు కాంగ్రెస్ పార్టీ ఆయన శ్రమను గుర్తించి మండల అధ్యక్షుడుగా ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వం ఏర్పడక ముందు నుండి పార్టీలో ప్రతి కార్యక్రమంలో చురుకుకు పాల్గొన్న అధ్యక్షులుగా కొండల్ యాదవ్ కు రావడం చాలా సంతోషమని అన్నారు ప్రస్తుతం ఎల్ల కొండ సర్పంచి గెలుపొందినప్పటి నుంచి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని అదేవిధంగా మండలంలోని ప్రతి గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చే విధంగా సర్పంచుల అధ్యక్షుడిగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరిగూడ గ్రామ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ. నాగిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్. అత్తాపూర్ యాదగిరి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## మాజీ సి ఎం వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మెడికల్ క్యాంపు మందుల పంపిణీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త .

శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ లో సురేష్ నాయక్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా సి ఎం ఆర్ హాస్పిటల్, బిగ్ టీవీ సౌజన్యంతో కార్యక్రమంలో బాగంగా ఆరోగ్య శిబిరం, మందుల పంపిణీ , కేక్ కటింగ్, అనంతరం అన్న దాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్ఛార్జ్ , టి పి సి సి ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ , ఎం బి సి కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ , యాదవ కార్పొరేషన్ చైర్మన్ ఎం. రఘునాథ్ యాదవ్, ట్రైక ర్ చైర్మన్ బెల్లయ్య నాయక్ , శేరిలింగంపల్లి కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే నియోజక వర్గం కి చెందిన పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలను స్మరించుకుంటూనే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రస్తుత పథకాలను ప్రశంసించారు. అలాగే, కాంగ్రెస్ పార్టీలో సురేష్ నాయక్ పనితీరును అనుసరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమాజ శ్రేయస్సు కోసం ఆరోగ్య శిబిరం, ఉచిత మందుల పంపిణీ, అన్నదానం వంటి కార్యక్రమాలు చేపట్టి, తన సోదరుడి సేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తున్న నాగేశ్ ను సభికులు అభినందించారు.





## నాగర్ కర్నూల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి. ఎమ్మెల్సీ.ఎమ్మెల్యే

నీలగిరి వార్త

నాగర్‌కర్నూల్‌లో నూతన జిల్లా రవాణా శాఖ కార్యాలయం ప్రారంభం రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించిన ఆధునిక భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వ్యాఖ్య.కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని ఇందిరా మహిళా శక్తి భవనంలో కార్యాలయం ఏర్పాటు. రిబ్బన్ కట్ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్. కార్యాలయంలోని వివిధ విభాగాలు, సౌకర్యాలను పరిశీలించిన మంత్రి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమర్థవంతమైన సేవలు అందించాలని అధికారులకు ఆదేశం. డీటీఓ కార్యాలయ చాంబర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే. డీటీఓ ఇమ్రాన్ అహమ్మద్‌ను అభినందించిన మంత్రి. డ్రైవింగ్ లైసెన్స్‌లు, వాహన రిజిస్ట్రేషన్‌లు, పర్మిట్లు వేగంగా అందించాలని సూచన. ప్రైవేట్ బస్సుల తనిఖీలు, రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలని డీటీఓకు ఆదేశం. ప్రభుత్వ సేవల వికేంద్రీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం. నూతన భవనంలో విశాలమైన వేచి ఉండే హాల్, డిజిటల్ సేవలకు ఆధునిక సౌకర్యాలు. రవాణా శాఖ సేవలు మరింత సులభం, సమర్థవంతంగా అందనున్నాయని మంత్రి వెల్లడి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి. ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మాజీ సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్





మియాపూర్ నీలగిరి వార్త .

దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జీవితం ప్రజా సంక్షేమం, మానవతా విలువలు, నిస్వార్థ ప్రజాసేవకు చిరస్మరణీయ నిదర్శనమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. దృఢ సంకల్పం, అంకితభావం, కష్టపడే తత్వం, ప్రజాసేవ పట్ల నిబద్ధత ఉంటే జీవితంలో ఏ శిఖరాన్నైనా అధిరోహించవచ్చని ఆయన అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా మియాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో వి. జగదీశ్వర్ గౌడ్ చే బర్త్ డే కేక్ ను కట్ చేయించారు. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ , మైనారిటీ నేత ఇలియాస్ షరీఫ్, నడిమింటి కృష్ణ , కాంగ్రెస్ నాయకులు , మన్నేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, ఫయాజ్ , దుర్గం శ్రీహరి గౌడ్, తాంద్ర రామచందర్ గౌడ్, మన్నే విజయ్ ముదిరాజ్, కవిరాజ్, సౌందరరాజన్, దోర్నాల రవి కుమార్, దుర్గేష్ , రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ హఫీజ్ పటేల్, విజేత కళాశాల విద్యార్థులు మరియు ఫ్యాకల్టీ, ఇంచార్జీ లు ఫరినా , ప్రభాకర్ లు తో పాటు ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలను సమర్పించి జయంతి వేడుకలను జరుపుతూ, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి వంటి రంగాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఏ విద్యార్థి భవిష్యత్తుకు అడ్డంకి కాకూడదనే సంకల్పంతో ఉన్నత విద్యకు అవకాశాలు కల్పించే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని తెలిపారు. విద్య ద్వారా వ్యక్తి జీవితమే కాకుండా కుటుంబం, సమాజం, రాష్ట్ర భవిష్యత్తు కూడా మారుతుందనే విశ్వాసంతో ఆయన పాలన సాగిందని అన్నారు.

# నవారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు.

## మహానేతకు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు..

తెల్లాపూర్ నీలగిరి వార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రైతు బాంధవుడు, ప్రజా సంక్షేమ సారథి దివంగత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి, నివాళి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన నాయకులు మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, రైతు సంక్షేమ పథకాలు వంటి అనేక ప్రజాహిత కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.అనంతరం ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుండాలని, పేదలు, రైతులు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవారి శ్రీనివాస్ రెడ్డి, నల్ల మధు ప్రకాష్ రెడ్డి మాజీ వార్డు సభ్యుడు యాద్ లాల్, ఆక్రం నవారి సాయినాథ్ రెడ్డి, , ఖానాపూర్ సాయిచందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానేతకు ఘనంగా నివాళు లర్పించారు.



# శేరిలింగంపల్లిలో ఘనంగా డాక్టర్ వై.ఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు..



## పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్.



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా మియాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద యూత్ కాంగ్రెస్ నాయకుడు రంగా రెడ్డి జిల్లా యూత్ కాంగ్రేస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల కార్యక్రమంతో పాటు అయ్యప్ప సొసైటీలో సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు, అన్నదాన కార్యక్రమంలో వి. జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ , తెలంగాణ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్ , ట్రై కార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్, కాంగ్రెస్ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, కళాశాల విద్యార్థులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి వంటి రంగాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఏ విద్యార్థి భవిష్యత్తుకు అడ్డంకి కాకూడదనే సంకల్పంతో ఉన్నత విద్యకు అవకాశాలు కల్పించే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని తెలిపారు. విద్య ద్వారా వ్యక్తి జీవితమే కాకుండా కుటుంబం, సమాజం, రాష్ట్ర భవిష్యత్తు కూడా మారుతుందనే విశ్వాసంతో ఆయన పాలన సాగిందని అన్నారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు గ్రామాల్లో పర్యటిస్తూ వారి కష్టసుఖాల్లో భాగస్వామి కావడం వైఎస్ఆర్ నాయకత్వంలోని విశిష్ట లక్షణమని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాల్లో ఆశలు నింపి, ప్రభుత్వం ప్రజల గడపకు చేరాలనే ఆలోచనను కార్యరూపంలో చూపించిన దూరదృష్టి గల నాయకుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ఈ కార్యక్రమాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, కృష్ణ, మన్నేపల్లి సాంబశివరావు, కట్ల శేఖర్ రెడ్డి, మహిపాల్ యాదవ్, మోహన్ సింగ్, గోపాల్ నాయక్, మిరియాల ప్రీతం, శ్రీమతి ప్రసన్న సురేష్ నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీహరి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్, రాంచందర్ గౌడ్, రవికుమార్, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాకీర్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పటేల్, సాయి కిషోర్, రామస్వామి, సురేష్, బ్రహ్మయ్య యాదవ్, ముక్తార్, యాద గౌడ్, హరి కిషన్, సాజిద్, డాక్టర్ ప్రసాద్, శ్యామ్ నాయక్, ప్రేమ్ యాదవ్, సర్దార్, మహిళా కాంగ్రెస్ నాయకులు అనిత, జయ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్:

## 5.60 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణం మరియు పరిసర గ్రామాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి భారీగా సొత్తును స్వాధీనం చేసుకున్నారు. చైన్ స్నాచింగ్, పాన్ షాపులు మరియు మోటార్ సైకిళ్ల చోరీలతో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న ఈ ముఠాను కొవ్వూరు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టణ సీఐ పి. విశ్వం తెలిపిన వివరాల ప్రకారం, గోపాలపురం మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన చండాడ లీలాదుర్గ ప్రసాద్ మరియు తాళ్ళపూడి మండలం వేగేశ్వరపురం గ్రామానికి చెందిన పెట్టా సతీష్‌ను నిందితులుగా గుర్తించారు. వీరు గత కొంతకాలంగా కొవ్వూరు పరిసర ప్రాంతాల్లో వరుస నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. ఈ క్రమంలో, ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో కొవ్వూరు సమీపంలోని దొమ్మేరు అండర్ పాస్ వద్ద పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు నిందితుల నుంచి సుమారు 5.60 లక్షల రూపాయల విలువైన సొత్తును, రెండు మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో కొవ్వూరుకు చెందిన మల్లుల బంగారం మెడలో నుంచి అపహరించిన రెండు కాసుల బంగారు త్రాడు, నల్లజర్ల మండలం పుల్లలపాడుకు చెందిన ఎర్రగొల్ల సుబ్బలక్ష్మి నుంచి చోరీ చేసిన రెండున్నర కాసుల బంగారు సూత్రాలు, త్రాడు ఉన్నాయి. వీటితో పాటు కొవ్వూరులోని ఒక పాన్ షాపులో దొంగిలించిన సిగరెట్ పాకెట్లు మరియు గోపాలపురం, వాడపల్లి గ్రామాల్లో అపహరించిన రెండు మోటార్ సైకిళ్లను పోలీసులు రికవరీ చేశారు. ఈ కేసును తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, కొవ్వూరు సబ్ డివిజన్ డీఎస్పీ జి.



దేవకుమార్ పర్యవేక్షించారు. కొవ్వూరు టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. విశ్వం, ఎస్ఐ పి. రవీంద్ర బాబు మరియు సిబ్బంది కె. సత్యనారాయణ, జయరాం, అనిల్, అఫ్సారీలు సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి నిందితులను పట్టుకున్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో రిమాండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకోవడంలో చూపిన సమయస్ఫూర్తిని మరి

# గోష్పాద క్షేత్రంలో శివాలయ అభివృద్ధి పనులకు భూమి పూజ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరులోని ప్రసిద్ధ గోష్పాద క్షేత్రంలో రూ. 3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న శివాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై, శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. అనంతరం వేద పండితుల సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక హోమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, గోష్పాద క్షేత్రం ఎంతో పవిత్రమైనదని, ఇక్కడ నిర్మించబోయే నూతన శివాలయం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను చేకూరుస్తుందని పేర్కొన్నారు. నిర్మాణం పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆలయం అందుబాటులోకి వస్తే క్షేత్ర ఆధ్యాత్మిక వైభవం మరింత పెరుగుతుందని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొవ్వూరును ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి స్థానిక నాయకులు మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, పిల్లలమర్రి మురళీకృష్ణ, పొట్రు మురళి, దేవాదాయ శాఖ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా పెద్దేవంలో వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు పేదలకు దుస్తుల పంపిణీ





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలోని సినిమా హాల్ సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దేవం గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాజనగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా కొవ్వూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ తలారి వెంకట్రావు హాజరై, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా తోట రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు పేదలకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ తలారి వెంకట్రావు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుచేశారు. "వైఎస్సార్ పాలనలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ప్రాజెక్టుల నిర్మాణంతో 'జలయజ్ఞం' వంటి కార్యక్రమాల ద్వారా రైతుల జీవితాల్లో వెలుగులు నింపారు. పేదలకు అత్యుత్తమ వైద్యం అందించడానికి 'ఆరోగ్యశ్రీ', సొంతింటి కలను నెరవేర్చడానికి 'ఇందిరమ్మ ఇళ్లు', పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం 'ఫీజు రీయింబర్స్మెంట్' వంటి విప్లవాత్మక పథకాలను అమలు చేసి ప్రజానేతగా చిరస్థాయిగా నిలిచిపోయారు" అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, మాజీ సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, కొవ్వూరు మండల అధ్యక్షులు వేంపాటి సురేష్, బూత్ కన్వీనర్లు నల్లాకుల వేణుగోపాలకృష్ణ, మైలవరపు రాధాకృష్ణ, కోడి గంగారావు, ఎండపల్లి కృష్ణార్జునులు, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చముకూరి సత్యనారాయణ, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా వెంకట స్వామి, కొవ్వూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరరావు, తూర్పు గోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీరాజు, తాళ్లపూడి మండల కాపు సంఘ అధ్యక్షుడు నామ ప్రకాశం, బెజవాడ వీరాజులతో పాటు భారీ సంఖ్యలో నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొవ్వూరులో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

**కొవ్వు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరులో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని తమ అభిమాన నాయకుడిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కొవ్వూరులోని మెరకవీధి వాటర్ ట్యాంక్ వద్ద మరియు ముసలమ్మ ఆలయ సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, ఆయన ఆశయాలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేసుకున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేసిన రాజశేఖర్ రెడ్డి, పేదవాడి కళ్లల్లో ఆనందం చూడటమే లక్ష్యంగా పాలన సాగించారని నాయకులు కొనియాడారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, మహానేత ఆశయాలకు అనుగుణంగా పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలను చేపట్టారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంటమణి రమేష్ బాబు నేతృత్వంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళిన నాయకులు, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. పేదల పట్ల రాజశేఖర్ రెడ్డికి ఉన్న అపారమైన ప్రేమను, ఆయన ఆశయాలను చాటిచెప్పేలా ఈ సేవా కార్యక్రమాలు సాగాయి. ఈ కార్యక్రమంలో కొవ్వూరు టౌన్ అధ్యక్షుడు చిట్టూరి అన్నవరం, రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ, మండల అధ్యక్షుడు వెంపాటి సురేష్, జిల్లా నాయకుడు గండ్రోతు సురేంద్ర, జట్టా ఏడుకొండలు, ఇంటి వీర్రాజు, ఉప్పులూరి సూరిబాబు, కవల నాగేశ్వరరావు, పోసిన శ్రీలేఖ, మాజీ కౌన్సిలర్ అంకోలు లిల్లీ వెంకట పద్మలీల తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# 10వ రోజుకు చేరిన అధికారుల రిలే నిరాహార దీక్షలు

**నీలగిరి వార్త ప్రతినిది**

సింగరేణి సంస్థ రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని బుధవారం అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధనకై సిఎంఓఏఐ ఆర్జీ–3ఉ ఏపీఎ పరిధిలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు ఉధృతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారంనాటికి అధికారుల రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా 10వ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 8:25 గంటల నుంచే ఆర్జీ–3ఉ ఏపీఏ జీఎం ఆఫీస్ ఎదురుగా అధికారులు ఈ దీక్షా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధానంగా అధికారుల జీతాల అప్డేషన్(పే –అప్గ్రేడేషన్) ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, అలాగే జీతంలో భాగమైన పెర్ఫార్మెన్ రిలేటెడ్ పే (పీఆర్పీ) చెల్లింపులను ఆలస్యం చేయకుండా, తదితర అధికారుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ దీక్షను నిర్వహించారు. ఈ రోజు జరిగిన రిలే నిరాహార దీక్షలో సీఎంవోఏఐ అర్జీ 3 ఉ ఏపీఎ అధికారులు కూర్చుని తమ నిరసనను వ్యక్తం చేశారు:– దీక్షలో పాల్గొన్న సింగరేణి అధికారులు సిహెచ్. బాల రాజు, సూపరింటెండిశీగ్ ఇంజినీర్ (ఈఉ ఎం), ఏఎల్పి ఏపిఏ. షేక్ కాలేషా, అడిషనల్ మేనేజర్ ఓ.సి.పి–2 సందుమల్ల ఉపేందర్ సూపరింటెండిశీగ్ ఇంజినీర్(ఈ ఉ ఏం), ఓసిపి–2. ఎల్ . రవి చంద్ర. సీనియర్ పర్సనల్ ఆఫీసర్, పర్సనల్ డిపార్ట్మెంట్ జిఎంఓ దొండేటి రఘుకుమార్ జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈఉ ఎం), ఓసిఎం–1. పిప్పారం రవీందర్, సర్వే ఆఫీసర్, ఓసిఎం–1. విజయ కుమార్ సోనీ, సీనియర్ అండర్ మేనేజర్, ఏ ఎల్ పి డి ఏపీఎ డోగ్రీ. అజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈఉ ఎం), ఏ.ఎల్పి ఏ.పి.ఏ – కంటే. శ్యామ్ సన్,సీనియర్ అండర్ మేనేజర్, ఏ ఎల్ పి డి ఏపీఏ – ఆడెపు ఫనింద్ర సాయి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్), జిఎంఓ



అర్జీ–3. ఉన్నారు. సీఎంవోఏఐ అర్జీ 3 ఉ ఏపీఎ అధ్యక్షులు కోల శ్రీనివాస్, సెక్రటరీ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అధికారుల దీర్ఘకాలిక సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని, పీఆర్పీ ని చెల్లింపులను జాప్యం లేకుండా, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో,, కె .నాగేశ్వరరావు , జిఎం ఏపీఏ, ఏ . ఉదయభాస్కర్, ఏరియా ఇంజినీర్ అర్జీ 3, శ్రీ ధూ ధూప్ సింగ్ ఏరియా ఇంజినీర్ ఏపి ఏ, రాజేంద్రకుమార్ డీజీఎం సివిల్ మరియు ఏరియాకు చెందిన పలువురు సింగరేణి అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలిపారు......

# రూ.39.80 లక్షల సీసీ రోడ్డు, డ్రైన్ ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

**నీలగిరి వార్త ప్రతినిది**

కరీంనగర్ నగరంలోని 21వ డివిజన్‌లో రూ. 39.80 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ పనులను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం 9వ డివిజన్‌లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో నాణ్యమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని మేయర్ తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు నివారించేలా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజానాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి

## 77వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**నీలగిరి వార్త ప్రతినిది**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ, 1949 జూలై 8న అప్పటి మద్రాస్ రాష్ట్రంలోని (ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్ కడప జిల్లా) పులివెందులలో జన్మించిన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వైద్య విద్యను పూర్తి చేసం అనేక ప్రజాహిత పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ఆయనను ప్రజల హృదయాలకు మరింత చేరువ చేసిందని అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం వైఎస్సార్ అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని కర్నే రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజానాయకుడు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయుడి ఆత్మహత్య ఘటనపై ప్రభుత్వాన్ని నిలదీసిన తెలంగాణ రక్షణ సేన.

రిటైర్మెంట్ ప్రయోజనాలు 30 రోజుల్లో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్.

తెలంగాణ రక్షణ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు వెలిగేటి రవికుమార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జనగామ జిల్లా పూర్ణిమ కాలనీకి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పగిడిపల్లి మల్లయ్య ఆత్మహత్య ఘటన తీవ్ర విషాదకరమని తెలంగాణ రక్షణ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు వెలిగేటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రశాంతంగా గడపాల్సిన రిటైర్మెంట్ జీవితంలో తీవ్ర మనోవేదనకు గురై, 32 పేజీల సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని ఆయన అన్నారు. రిటైర్మెంట్ అనంతరం రావాల్సిన బెనిఫిట్స్ సకాలంలో అందకపోవడం వల్లే మల్లయ్య తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని ఆరోపించారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలను ప్రభుత్వం ఆలస్యం చేయడం సరైన విధానం కాదని విమర్శించారు. ప్రభుత్వ కార్యాలయాల అభివృద్ధి, ఇతర ఖర్చులకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం, రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బెనిఫిట్స్ విషయంలో మాత్రం నిధుల కొరతను సాకుగా చూపుతోందని రవికుమార్ ఆరోపించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రిటైర్మెంట్ అనంతరం రావాల్సిన అన్ని ప్రయోజనాలను 30 రోజుల్లోగా అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఆలస్యమైతే వడ్డీతో సహా చెల్లించేలా చట్టపరమైన నిబంధనలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.




## తూర్పు నియోజకవర్గంలోని కొండ పటేల్ కాలనీలో.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కొండా దంపతుల ఆదేశం మేరకు కొండా దంపతులు నాయకత్వంలో డాక్టర్ వైయస్ జయంతి సందర్భంగా వైయస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కొండా పటేల్ కాలనీలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇందిరమ్మ రాజ్యం కోసం పాటుపడిన గొప్ప మహానేత అని కొనియాడారు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి  ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కొండ అభిమానులకు కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో కొండా పటేల్ కాలనీ అధ్యక్షుడు దౌడు నాగరాజ్, కాంగ్రెస్ నాయకులు బూర మహేందర్,ఎస్కే ఇస్మాయిల్, సర్దార్ జస్వీర్ సింగ్ ఠాగూర్, బజరంగ్ సింగ్, శ్యామల మార్క్, వాడపల్లి రవి, రామగిరి శ్రీవిద్య,రేణుక, హుస్సేన్, గూడూరు రవళిక, రబ్బాని, నాజియా,  పెద్ద ఎత్తున కాలనీ వాసులు  పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేస్తూ విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ రమేష్, డాక్టర్ చందర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గురుపౌర్ణమి అన్నదాన కార్యక్రమ కరపత్రిక ఆవిష్కరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సేవను మించిన పూజ లేదన్న ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ త్రిపురానేని గోపీచంద్ ఈ నెల 29న వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు సాయి సేవాదళ్ గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న అన్నదాన మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రికను ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ శ్రీ త్రిపురనేని గోపీచంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సేవను మించిన పూజ లేదు" అని పేర్కొన్నారు. సాయి సేవాదళ్ వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉండటంతో పాటు సాయిబాబా బోధించిన మానవసేవే మాధవసేవ అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయని అభినందించారు. సాయి సేవాదళ్ అధ్యక్షులు శ్రీ ఆరుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ నెల 29వ తేదీన గురుపౌర్ణమి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. షిర్డీలో నిర్వహించే విధంగా నాలుగు హారతులు, "ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి" అఖండ ఏకనామ జపం, మధ్యాహ్నం మహా అన్నదానం, సాయంత్రం పల్లకి ఉత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాయిభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి సేవాదళ్ ప్రతినిధులు బాచువాల విజయ్కుమార్, చిట్టిమల్ల విజయ్కుమార్, బాసాని రాజేంద్ర ప్రసాద్, పసుపులేటి రవీందర్, వేముల శ్రీనివాస్, అడ్డగూడి కళ్యాణ్, రవీంద్రాచారి, కటకం అశోక్, మాదారపు శివశంకర్, ఇగవా సాయి పాల్గొన్నారు. అలాగే సాయిబంధు మహిళా పొదుపు సంఘం సభ్యులు ఆరుట్ల ప్రసూన, తంగెళ్లపల్లి స్వరూప, చిన్నాల హారిక, వేముల కమల, మాదారపు రజని తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కామ్రేడ్ వీరాచారి మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు.

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ కడియాల వీరాచారి ఆకస్మిక మరణం ప్రజా ఉద్యమాలకు కమ్యూనిస్టు నిర్మాణానికి తీరనిలోటని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. అనారోగ్యంతో అశువులు బాసిన సిపిఎం సీనియర్ నాయకుడు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమరజీవి కడియాల వీరాచారి మృతదేహాన్ని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ వీరాచారి మార్క్సిజాన్ని వంట పట్టించుకోని సమసమాజ స్థాపన కోసం తుది శ్వాస వరకు పనిచేశాడని ఈ క్రమంలో అనేక భూ పోరాటాలను ప్రజా ఉద్యమాలను నల్లబెల్లి మండలంలో నిర్వహించారని నీతిగా నిజాయితీగా అనేక నిర్బంధాలు వచ్చిన తట్టుకొని నిలబడ్డాడని అలాంటి కామ్రేడును కోల్పోవడం ఎంతో బాధాకరమని ఆయన ఆశయ సాధన కోసం వర్గ సామాజిక ఐక్యత బలోపేతానికి కృషి చేయడమే వీరాచారికి ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని తెలిపారు. అంతిమయాత్రలో ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న పాడిన పాటలు కంటతడి పెట్టించాయి. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య, సహాయ కార్యదర్శి మార్త నాగరాజు సిపిఎం జిల్లా నాయకులు మండల ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా దివంగత నేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి.

77వ జన్మదిన వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పోచమ్మ మైదానం సెంటర్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డి. అయూబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ  బస్వరాజు సారయ్య ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎరబెల్లి స్వర్ణ పాల్గొని పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య మాట్లాడుతూ డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి  పేదల సంక్షేమం కోసం నిరంతరం తాపత్రయపడ్డారని, రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలు ఎన్నో తీసుకొచ్చి పేదల అభ్యున్నతికి పాటుపడినారని, పేర్కొన్నారు. రాజకీయంగా మేము తెలంగాణ వాదుల మైనప్పటికీ, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వరంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో రంగశాయిపేట లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు, వరంగల్ శాశ్వత మంచినీటి పథకానికి, రాజీవ్ గృహకల్ప కింద ఇండ్లను  తదితర పథకాలను మంజూరు చేసి శంకుస్థాపన చేసిన మహనీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అతన్ని ఈ సందర్భంగా స్మరిరించుకున్నారు,

కానీ డా. వై. ఎస్.రాజశేఖర్ రెడ్డి వారసులమని చెప్పుకునే పెద్దలు, గతంలో దేశాయిపేట మరియు దూపకుంట లో పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ పట్టాల లబ్ధిదారులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్ రూములు మంజూరు చేయించి ఇచ్చినప్పుడే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నిజమైన నివాళు లు అర్పించిన వారవుతారని ఆ విధంగా లబ్ధిదారులకు, లబ్ధి చేకూర్చే చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు టైగర్ నల్లగొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరిష-శ్రీమాన్, తత్తరి లక్ష్మణ్, జన్ను అరుణ్, దామెర సర్వేశం, ధూపం సంపత్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కురవి పరమేశ్వర్, తూర్పు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, జన్ను రవి, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమ లక్ష్మి, గిరి గిరి పుష్ప ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండి బజార్ మర్చంట్ అధ్యక్షులు ఎండి మాషుక్, ఓబీసీ కోఆర్డినేటర్ కోదాటి అనిల్,ఎన్ ఎస్ యూ ఐ నగర మాజీ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, బొలుగొడ్డు శ్రీనివాస్, సందెల దామోదర్, బత్తిని లింగయ్య, నరిగే శ్రీను,తోట బాలరాజు, మార్త ఆంజనేయులు, రామ యాదగిరి, బోలుగొడ్డు అనిల్, గుత్తికొండ తిరుపతి,బత్తుల వినోద్, గజ్జల లింగమూర్తి, ఎండి కమాలుద్దీన్, పెండ్యాల కొమురయ్య, నటరాజు శ్రీధర్, ఇనుగాల బాబు, డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్, సన్నీ , గుండేటి సతీష్, వస్కుల ఉదయ్, బండ్ల సురేందర్, జిన్నారపు రాజు, ఆదాం, కుసుమ మురళి తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తెలిపారు.



# నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.

క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించిన జీడబ్ల్యూఎంసీ కమిషనర్  వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, బిల్లుల చెల్లింపులకు సంబంధించిన అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుని, నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బల్దియా పరిధిలోని రాంపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్సీ) నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం వరంగల్ పరిధిలోని రామన్నపేటలో డ్రైనేజీ నిర్మాణ పనులు, వాటికి సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రక్రియను సమీక్షించారు. తదుపరి దేశాయిపేటలోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ నిర్వహణ, అభివృద్ధి పనులు, 12వ డివిజన్లో మున్నూరు కాపు సంఘం వద్ద సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు, పెరుక సంఘం సమీపంలో మిగిలిన అభివృద్ధి పనులు, లక్ష్మీ మేఘ టౌన్షిప్లో బీరన్నగుడి సమీపంలో హెచ్డీపీఈ పైప్లైన్ పనులు పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అలాగే 16వ డివిజన్లో గోవిందరాజుల గుట్ట వద్ద నిర్మిస్తున్న ఈఎల్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ పనులు, అదే డివిజన్లో కొనసాగుతున్న రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. పైడిపల్లి ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులు, లక్ష్మీపురంలో ఇంజనీరింగ్ విభాగం చేపడుతున్న అభివృద్ధి పనులు, జాన్పాక్ ప్రాంతంలో చేపట్టనున్న అభివృద్ధి పనులు కూడా పరిశీలించారు. అదేవిధంగా చింతల్, రంగశాయిపేట, ఉర్సు ప్రాంతాల్లో పూర్తయిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రక్రియను సమీక్షిస్తూ, ప్రజలకు ఉపయోగపడే పనులను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవి కుమార్, సంతోష్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రంగారావు, సురేష్, అసిస్టెంట్ ఇంజనీర్లు రామన్న, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# 100 టీపీడీ సీబీజీ ప్లాంట్ ఏర్పాటు టెండర్ ప్రక్రియపై ఎన్ఐయూఏతో వీడియో కాన్ఫరెన్స్



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలో ప్రతిపాదిత 100 టన్నుల సామర్థ్యం (100 భూణ) కంప్రెస్డ్ బయో గ్యాస్ (జదీ+) ప్లాంట్ ఏర్పాటు కోసం చేపట్టనున్న టెండర్ ప్రక్రియపై జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, జిడబ్లుఎంసి కమిషనర్ వెంకన్న లతో బుధవారం ఢిల్లీలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ (చీ×ఖూ) ట్రాన్సాక్షన్ అడ్వైజరీ బృందంతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీబీజీ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన టెండర్ డాక్యుమెంట్లు, అర్హత ప్రమాణాలు, బిడ్డింగ్ విధానం, ప్రాజెక్టు అమలు కాలపట్టిక, పెట్టుబడిదారులను ఆకర్షించే అంశాలు, పీపీపీ విధానంలో చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై సవివరంగా చర్చించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ,



నగరంలో ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు 100 టీపీడీ సీబీజీ ప్లాంట్ ఒక కీలక మౌలిక సదుపాయంగా నిలుస్తుందని తెలిపారు. వ్యర్థాలను విలువైన బయో ఇంధనంగా మార్చడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, పరిశుభ్రమైన నగర నిర్మాణం, సుస్థిర పట్టణాభివృద్ధి లక్ష్యాల సాధనకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. టెండర్ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జీడబ్ల్యూఎంసీ మున్సిపల్ కమిషనర్ టి. వెంకన్న, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్ కుమార్, ఎన్ఐయూఏ ట్రాన్సాక్షన్ అడ్వైజరీ బృందం ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యు జీ డి ప్రాజెక్ట్ ఏర్పాటు కు విధి విధానాలను రూపొందించండి.

### సి డి ఎం ఏ డా.టి కే శ్రీదేవి.

### యు జీ డి ప్రాజెక్ట్ పురోగతి పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ.

### నగరం నుండి పాల్గొన్న కమిషనర్ టి.వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జీ డి) ఏర్పాటు కోసం విధి విధానాలను రూపొందించాలని సి డి ఎం ఏ డా.టి కే శ్రీదేవి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని సి డి ఎం ఏ కార్యాలయం నుండి యు జీ డి ప్రాజెక్ట్ పురోగతి పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నగరం నుండి కమిషనర్ టి.వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భం గా సి డి ఎం ఏ మాట్లాడుతూ నగరానికి సంబంధించి యు జీ డి ఏర్పాటు కు డి పి ఆర్ సిద్ధం చేయడం జరిగిన నేపథ్యం లో టెండర్ ప్రక్రియ విధి విధానాలను పాటిస్తూ త్వరితం గా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్ పి వి)తరహాలో ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ (పి ఐ యు) ను అనుసరిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సి డి ఎం ఏ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్ ఈ రాజ్ కుమార్, ఈ ఈ లు రవి కుమార్, సంతోష్ బాబు, డి ఈ లు స్పందన, పబ్లిక్ హెల్త్ డి ఈ లు కార్తీక్ రెడ్డి, మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.






## గుర్తు తెలియని మహిళ రైలు కింద పడి మృతి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఇంటికన్నె రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని మహిళ రైలు కింద పడి మృతి. జూలై 7న రాత్రి 9:45 గంటలకు ముందు నవజీవన్ ఎక్స్‌ప్రెస్ కింద పడి 25-30 ఏళ్ల యువతి మృతి చెందినట్లు గుర్తించారు. ఆమె వద్ద గుర్తింపు పత్రాలు, నగదు, టికెట్ ఏవీ లభించలేదు. 5’5” ఎత్తు, నల్లటి జుట్టు, సన్నని శరీరాకృతి కలిగిన మృతురాలు నల్ల లెగ్గిన్, తెలుపు టాప్ ధరించి ఉంది. వీపుపై పుట్టుమచ్చ ఆధారంగా గుర్తింపు ప్రయత్నాలు చేస్తున్నారు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచారు. జీఆర్‌పీ సీఐ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ జి.సుదర్శన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలిసినవారు 9701747014, 8712658627 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## నేడు భద్రకాళి అమ్మవారిని దర్శించుకోనున్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గురువారం జిల్లాలో పర్యటిచున్నారు ఈ పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి రోడ్ మార్గం ద్వారా వరంగల్ నిట్ చేరుకొని అక్కడి నుండి సుబేదారి ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ సందర్శించి ఆర్ట్స్ కాలేజ్ ఐడిఓసి ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ లో ముక్త్ భారత్ ర్యాలీ జెండా ఆవిష్కరిస్తారు. అక్కడినుంచి రెడ్ క్రాస్ సందర్శించి అనంతరం నీట్ చేరుకొని భోజనం అనంతరం. బాలికల ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ని సందర్శించి అక్కడి నుంచి సాయంత్రం భద్రకాళికి చేరుకొని సాయంత్రం రాజ్ భవన్ చేరుకుంటారని రాజ్ భవన్ అధికార వర్గాలు వెల్లడించాయి.



## స్టేషన్ ఘనపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన.

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ స్టేషన్ ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, రికార్డులు, నేరాల వివరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదగా ఉండాలని, ప్రతి ఫిర్యాదుకు రశీదు ఇవ్వాలని, రాత్రి సమయాల్లోనూ తక్షణం స్పందించి ప్రజల్లో న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.




## అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా

### ఎమ్మెల్యే జారే జన్మదిన వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి,జులై 8, నిలగిరి వార్త న్యూస్:**

అశ్వరావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ప్రజలకు సేవలందిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు,
ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జారే అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






## అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా

### ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి,జూలై 8, నిలగిరి వార్త న్యూస్**

పేదవాడి కన్నీరు తుడిచిన చేతులు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడు ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంట్,రైతుకు రుణమాఫీ, పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన పేరు వైయస్సార్ కీర్తిశేషులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఘన నివాళులు మీ ఆశయాలే మా స్ఫూర్తి చరిత్రలో నిలిచిపోయే పథకాలు ఇచ్చారు, ప్రజల మనసుల్లో చోటు సంపాదించారు వైయస్ఆర్ పేదల పెన్నిధి మీరు బ్రతికే ఉన్నారు మా గుండెల్లోపేదల పెన్నిధి, అభివృద్ధి ప్రదాత”మీ ఆశయ సాధనకై మేము కృషి చేస్తాం 77వ జయంతి సందర్భంగా ఘన నివాళులు, ఈకార్యక్రమాలో అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు....





## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం.

### వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా హనుమకొండ డీసీసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ పాలన సాగిందన్నారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగా ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు.



## పవన్ కళ్యాణ్ వీరాభిమాని పానుగంటి నిరంజన్ అంత్యక్రియల్లో పాల్గొన్న.

### గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



బుధవారం హనుమకొండ జిల్లాలో కేయూ యూనివర్సిటీ దగ్గర హనుమాన్ నగర్ చెందిన పవన్ కళ్యాణ్ వీరాభిమాని పానుగొటీ నిరంజన్ మరణించిన వార్త తెలవడంతో హుటాహుటిన వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అనంతరం నిరంజన్ అంతిమయాత్రలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ నిరంజన్ చివరి కోరిక పవన్ కళ్యాణ్ ని కలవాలని ఒక మెసేజ్ ద్వారా స్పందించి వెంటనే నిరంజన్ కుటుంబ సభ్యులను మనోధైర్యాన్ని కల్పించి ఆర్థికపరంగా ఆదుకొని అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చినారు కొద్ది రోజులకే నిరంజన్ మరణించడం ఇరు రాష్ట్రాల తెలుగు ప్రజలకు దుర్భాంతి గురైనారు ఈ వార్త పవన్ కళ్యాణ్ తెలిసిన వెంటనే దిర్భావంతి గురి అయినాడు నిరంజన్ కుటుంబ సభ్యులకు ఫోన్లో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని నింపినాడు అన్నివేళలా తెలంగాణ ప్రజలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారికి రుణపడి ఉంటారు కార్యక్రమంలో చిలివేరి శంకర్. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్. బాలు గౌడ్. మెరుగు అశోక్ తులసి శశి గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు..

## నల్లబెల్లి మండలంలోని దస్తగిరిపల్లెకు చెందిన ఏఎస్సై ఎండీ అంకుస్ (59).

### తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



ములుగు పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న అంకుస్.మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని నర్సంపేట మార్చురీకి తరలింపు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## 27వ వార్డు పరిధిలో పాముల భయంతో ప్రజల ప్రాణాలకు పొంచి ఉన్న ముప్పుపై తక్షణ చర్యల కొరకు విన్నపం

### గుల రేణుక (27వ వార్డు కౌన్సిలర్) రేగుల శ్రీకాంత్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 27వ వార్డు పరిధిలో చెరువు పరిసరాల అపరిశుభ్రత, డ్రైనేజీ సమస్యలు మరియు పాముల భయంతో ప్రజల ప్రాణాలకు పొంచి ఉన్న ముప్పుపై తక్షణ చర్యల కొరకు విన్నపం – రేగుల రేణుక, కౌన్సిలర్, రేగుల శ్రీకాంత్ మన మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన, ప్రాణసంకటమైన సమస్యను మీ దృష్టికి తీసుక



## 10వ తేదీన బంద్ కు వామపక్ష విద్యార్థి సంఘాలకు అఖిలభారత యువజన సమైక్య మద్దతు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

10వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాలకు ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. 10వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాలకు అఖిలభారత యువజన సమైక్య. ఏఐవైఎఫ్. సంపూర్ణ మద్దతిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా కన్వీనర్ ఎం.ప్రవీణ్ జిల్లా కో-కన్వీనర్ దువ్వల నరేష్ రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి.శివప్రసాద్, జిల్లా నాయకుడు సంపత్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏఐవైఎఫ్ విద్యారంగ సమస్యల బంద్ కు మద్దతు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని సంక్షేమ హాస్టల్లో వసతులు కల్పించాలని పెరిగిన ధర కనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, కామారెడ్డి జిల్లాలో విచ్చలవిడిగా కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజులను కేజీ నుండి పదో తరగతి వరకు లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని లేనిపక్షంలో మా విద్యార్థి సంఘాలు ప్రతిఘటిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.




## జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దకని బాలరాజ్ కుటుంబానికి రేషన్ కిట్లు పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి నియోజకవర్గంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దకని బాలరాజ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర రేషన్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలు, నాయకుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బాధ్యతగా ఉంటుందని తెలిపారు. కష్టసుఖాల్లో పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడం కాంగ్రెస్ సిద్ధాంతమని, పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు అవసరమైన సమయంలో కాంగ్రెస్ కుటుంబం అండగా ఉంటుందని పేర్కొన్నారు.సమాజ సేవే లక్ష్యంగా జీసీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గెజివెల్లి మాధవ రెడ్డి, నట్ట లింగం, కంతి వసంత, తాకాని రమేష్, తాకాని బాబు, శ్రీను, స్వామి, బాబు, గ్రామ పెద్దలు.స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మరియు జీసీఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# కాంటాక్ట్ విధానాన్ని రద్దుచేసి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని ధర్నా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కాంటాక్ట్ విధానాన్ని రద్దుచేసి కార్పొరేషన్ ను ఏర్పాటు. చేయాలని కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు రెండవ రోజు ధర్నా నిర్వహించిన కార్మికులు. మరియు ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. దశరథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేస్తానని కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పుడు ఇస్తున్న రూ.15 వేల 600 ప్రభుత్వము కాంట్రాక్టర్లకు ఇవ్వడం జరుగుతుంది కానీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ పోగా రూ.11 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ ద్వారా ఇవ్వడం వల్ల రాష్ట్రంలో కాంట్రాక్టర్ల కార్మికుల మిగిలిన పైసలు ప్రభుత్వానికి ఉపయోగం ఉంటుందని కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని కార్పొరేషన్ ద్వారా వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్. పేషెంట్ కేర్. సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు సంబంధించిన వేతన సవరణ ఒప్పంద కాల పరిమితి ముగిసి సంవత్సరమవుతుందని ఇప్పటివరకు అవే వేతనాలు అన్యాయమని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్. ఔట్సోర్సింగ్. విధానాన్ని రద్దుచేసి కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని మరియు పిఆర్సి ప్రకటించడం కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు సుప్రీంకోర్టు జీవో ప్రకారం రూ.26 వేల వేతనం ఇవ్వాలని పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలని ఈ ధర్నా సందర్భంగా వారు డిమాండ్ చేశారు.




అదేవిధంగా ఈనెల 9వ తేదీ కోటి లోని డిఎం కార్యాలయం ముందు ముట్టడి కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటీయూసీ అనుబంధ సంఘం, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ పిలుపునివ్వడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. దశరథ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్. ఏఐటీయూసీ జిల్లా నాయకులు ప్రవీణ్, నరేష్ మరియు ఆస్పత్రి కార్మికులు కే.శ్రీనివాస్. ఎండి రఫీక్. ఎస్.కె షాజియా ఫాతిమా బైరమ్మ లక్ష్మీ మమత శ్యామల బాలు పర్వీన్ బేగం సతీష్ నర్సింలు దశరథ్ అజయ్ సందీప్ మహేందర్ సంతోష్ బి లక్ష్మి రజిత మల్లేష్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్, భాగ్యమ్మ, బాలరాజ్ గౌతమ్, సంజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంతర్గాంలో వైఎస్సార్‌కు ఘన నివాళి..!!

### వైఎస్సార్ సేవలను స్మరించిన కాంగ్రెస్ నేతలు.

నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : జులై 08:

టిటిపిఎస్ అంతర్గాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా అంతర్గాం మండలంలో ఘనంగా నివాళు లర్పించారు. రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సింగం కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, రాజకీయమంటే అధికారం కాదని, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే అవకాశమని విశ్వసించిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 1,500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర నిర్వహించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఉచిత విద్యుత్ అమలు కోసం తొలి సంతకం చేసిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు .పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి వైద్యులు, ఇంజనీర్లుగా ఎదగడానికి వైఎస్సార్ తీసుకొచ్చిన సంక్షేమ విధానాలే కారణమని తెలిపారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలు, వృద్ధులు, నిరుపేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి ఇచ్చిన హామీలను అమలు చేసిన ప్రజానాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉరుమేట్ల రాజలింగం, మండల



కాంగ్రెస్ అధ్యక్షుడు పెంద్రు హనుమాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి, సర్పంచులు అంగోతు రవి నాయక్, గాదే సుధాకర్, ముక్కెర రాజమౌళి, జాడి లోకేష్, కొలిపాక చంద్రారెడ్డి, అరకుటి కొమురయ్య, ఆరుముళ్ల మల్లేష్, గద్దల రాజయ్య, సాదుల సదానందం, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లగిశెట్టి రాకేష్, ఉప సర్పంచులు కొండ మహేష్, బొడ్డు రమేష్, గుమ్ముల శ్రీకాంత్, యాదండ్ల సుమన్, కాంగ్రెస్ నాయకులు జూల లింగయ్య, గజ్జల నాగరాజు, మాధవరావు, యువజన కాంగ్రెస్ నాయకులు మగ్గిడి రాకేష్, బోడకుంట సంతోష్, బాణాల బుజ్జిబాబు, కాంపల్లి సంతోష్, బాలసాని అంజయ్య గౌడ్, దస్తగిరి, ఎన్ఎస్‌యూఐ నాయకులు సంధి అక్షయ్, మురుమూరు వార్డు సభ్యులు మగిడి రమేష్, బూరుగు రాజు, లంక మధునయ, జూల విజయ్, వడ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు

### వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, మిషన్ భగీరథ శాఖ అధికారులు నీటి నాణ్యతను పరీక్షించాలి

### పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలి

### ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పంచాయతీరాజ్ ఇతర శాఖల అధికారులు చర్యలు తీసుకుంటూ.. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ సేవలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్ శాఖ, మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాల నియంత్రణ సాధ్యమని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే తప్పకుండా పాటించాలని గ్రామాల్లో గ్రామస్థాయి అధికారులు.. మున్సిపాలిటీలో సంబంధిత అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి నిలువ నీటిని ఉండకుండా చూడాలని పరిసరాలు పరిశుభ్రంగా చూసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ఎక్కడైనా జ్వరాల వ్యాప్తి ఉంటే వెంటనే ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని, కావాల్సిన మందులు వైద్యం అందజేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని, క్లోరినేషన్ పక్కాగా చేయించాలని స్పష్టం చేశారు. అలాగే పట్టణాలు, గ్రామాల్లోని ఆర్ఓ ప్లాంట్లను తనిఖీ చేయాలని నీటి నాణ్యత పరీక్షలు చేయాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ఆర్ఓ ప్లాంట్లు తనిఖీ చేయాలని సూచించారు. వైద్యులు తమ పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలని వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన అవగాహన కల్పించాలని ఆదేశించారు.మండల వైద్య అధికారులు అన్ని శాఖల అధికారులతో మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధులు, అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛమైన నీటిలో డెంగ్యూ దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని దీనిపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణాల్లో ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే నిర్వహించాలని ఆదేశించారు వర్షాలు కురిసిన మరుసటి రోజు నీటి నిలువలు ఉన్నచోట కచ్చితంగా డ్రై డే నిర్వహించాలని నీటి నిల్వలు ఎక్కువగా



ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయాలని బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సూచించారు. ఓపెన్ ప్లాట్లు ఉన్న గ్రామాలు, పట్టణాల్లోని యజమానులకు నోటీసులు జారీ చేసి నీరు నిలువ ఉండకుండా చూసుకునేలా చూడాలని అధికారులు సైతం మీరు నిలువ ఉండకుండా చూడాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలపై అవగాహన కల్పించాలి

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవలు పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గర్భిణుల నమోదు 100 శాతం చేయాలని, వారికి క్రమం తప్పకుండా పరీక్షలు వైద్యం, మందులు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీలు అయ్యేలా చూడాలని, నార్మల్ డెలివరీలు అయ్యేలా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు.

అన్ని రకాల వ్యాక్సిన్ల పంపిణీ లక్ష్యం 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. హెచ్ పీ వీ వ్యాక్సిన్ పంపిణీ లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. టీబీ పరీక్షలు నిరంతరం చేయాలని నిర్ధారణ అయిన వారికి మందులు, పోషకాహారం అందేలా చూడాలని ఆదేశించారు. ఎన్ సీ డీ స్క్రీనింగ్ పరీక్షలు పక్కాగా నిర్వహించాలని తెలిపారు. వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించాలని సీజనల్ వ్యాధులను నేపథ్యంలో కావలసిన మందులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆస్పత్రులకు వచ్చే వారికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఘన వ్యర్థాల నిర్వహణపై రూపొందించిన నమూనా ఆవిష్కరణఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రజలందరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ--2026 పై అవగాహన కల్పించేందుకు నాలుగు రంగుల చెత్త డబ్బాలతో చెత్తను వేరు చేసే విధానాన్ని సూచించే నమూనాను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.చెత్తను తడి, పొడి, హానికరమైన, ప్రత్యేక చెత్తగా వేరు చేసి గ్రామ పంచాయితీ సిబ్బందికి అందించాలని కోరారు. చెత్తను సరైన విధంగా వేరు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని, ఈ నియమాలను అందరూ పాటించాలన్నారు.

సమీక్ష సమావేశం లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, డీసీ హెచ్ ఎస్ రవీందర్, మిషన్ భగీరథ ఈఈ లు అన్వర్, సుమలత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హాజ్రాత్ మౌలా అలీ పండుగ వేడుకలు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం లోని తనుగుల గ్రామం లో హాజాత్ మౌలా అలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది గత ఒక వెయ్యి సంత్సరాలగా ప్రతి ఏడాది ఒకసారి జరుపుకోవడం ఇక్కడ అనవయితీగా వస్తుంది ఇక్కడ వెలిసిన మౌలాలి దర్గా ఎంతో శ్రేష్ఠమైన నది కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం పిలువపడి కోరిన కోర్కెలు తీర్చే హాజ్రాత్ మౌలా అలీ బాబా భక్తుల నమ్మకం ఇక్కడ భక్తులు మౌలా అలీ బాబా కి కూడుకలు దస్తులు కట్టి చాలా సంతోషం గా మొక్కుతా చెల్లించుకుంటారు మౌలాలి దర్గా దగ్గరికి వచ్చి కోరిక ఏదైనా కోరుకుంటే అది తప్పకుండ తీరుతుంది ఇక్కడి ప్రజల నమ్మకం ఈ కార్యక్రమం లో పాల్గొన్న దర్గా నిర్వాహకులు షేక్ ధావుద్,, షేక్ గౌస్ పాషా మరియు షేక్ రబ్బానీ, కలిమ్ పాషా, హాజమ్, శీలం రాజేందర్, అంబాలా సది, సిరిశీడు మొగిలి, కొమురయ్య, జక్కె రాంచరణ్, పంజలా అభిలాష్, గుండా రాజకుమార్,బుర్ర సాయిరాం,, బక్క స్వామి,దాసరి రాజేందర్, జక్కె పవన్, జక్కె హర్షవర్ధన్, గూణింటీ ప్రసాద్, దాసరి కార్తీక్, దాసరి చరణ్, సోల్లెటి రవితేజ, సోలెటి మల్లేశం, లీ అనిల్ కుమార్,, మరియు గ్రామ సర్పంచ్,జక్కె కిరణ్ ఉపసర్పంచ్ అంబాలా రజినీకాంత్, మాజీ సర్పంచ్ సిలుముల రామస్వామి గ్రామ పంచాయతీ పాలక వర్గం గ్రామ ప్రజలు ఇతర వివిధ గ్రామ ల లీ నుంచి వచ్చిన భక్తులు పాల్గొనడం జరిగింది...





# జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దకని బాలరాజ్ కుటుంబానికి రేషన్ కిట్లు పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దకని బాలరాజ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర రేషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలు, నాయకుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బాధ్యతగా ఉంటుందని తెలిపారు. కష్టసుఖాల్లో పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడం కాంగ్రెస్ సిద్ధాంతమని, పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు అవసరమైన సమయంలో కాంగ్రెస్ కుటుంబం అండగా ఉంటుందని పేర్కొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా జీసీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజివెల్లి మాధవ రెడ్డి, నట్ట లింగం, కంతి వసంత, తాకాని రమేష్, తాకాని బాబు, శ్రీను, స్వామి, బాబు, గ్రామ పెద్దలు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మరియు జీసీఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దకని బాలరాజ్ కుటుంబానికి రేషన్ కిట్లు పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి నియోజకవర్గంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దకని బాలరాజ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర రేషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలు, నాయకుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బాధ్యతగా ఉంటుందని తెలిపారు. కష్టసుఖాల్లో పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడం కాంగ్రెస్ సిద్ధాంతమని, పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు అవసరమైన సమయంలో కాంగ్రెస్ కుటుంబం అండగా ఉంటుందని పేర్కొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా జీసీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజివెల్లి మాధవ రెడ్డి, నట్ట లింగం, కంతి వసంత, తాకాని రమేష్, తాకాని బాబు, శ్రీను, స్వామి, బాబు, గ్రామ పెద్దలు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మరియు జీసీఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# 6 ఏళ్ల బాలిక కిడ్నాప్ కేసును 24 గంటల్లో ఛేదించిన మద్నూర్ పోలీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా మద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన 6 ఏళ్ల మైనర్ బాలిక అపహరణ కేసును పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించి, బాలికను సురక్షితంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలికను మహారాష్ట్రకు తరలించి విక్రయించేందుకు ప్రయత్నించిన నిందితుడిని అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టారు. కేసు వివరలోకెళ్తే ..ఫిర్యాదుదారురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె నిజామాబాద్‌కు వెళ్లిన సమయంలో ఇంటి వద్ద ఉన్న తన కుమార్తెను కుటుంబ సభ్యుల పరిచయస్తుడైన నిందితుడు మోసపూరితంగా అపహరించాడు. బాలిక కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, బాన్సువాడ డీఎస్పీ పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలు, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని విశ్లేషిస్తూ విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు బాలికను ఆటోలో మహారాష్ట్రలోని దెగ్లూర్ ప్రాంతానికి తీసుకెళ్లి, ఎవరికీ అనుమానం రాకుండా కొత్త దుస్తులు, గాజులు, కాళ్ల పట్టీలు కొనిచ్చినట్లు గుర్తించారు. అనంతరం నాందేడ్, ఔరంగాబాద్ ప్రాంతాలకు తీసుకెళ్లి బాలికను విక్రయించేందుకు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ అది సాధ్యంకాక తిరిగి దెగ్లూర్‌కు వచ్చినట్లు విచారణలో వెల్లడైంది. దెగ్లూర్‌లో బాలికతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నింది తుడిని మద్నూర్ పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా, త్వరగా డబ్బు సంపాదించాలనే దురాశతో ముందస్తు ప్రణాళిక ప్రకారం బాలికను అపహరించి విక్రయించేందుకు ప్రయత్నిం చినట్లు విచారణలో వెల్లడైనది. నిందితుడి వద్ద నుంచి ప్రయాణానికి సంబంధించిన రైలు టికెట్, బాలిక ధరించిన పాత దుస్తులు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాలికను క్షేమంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుడి వివరాలు: హార్నే రాజేందర్, తండ్రి: గోవింద్, వయస్సు: 42 సం, నివాసం: తాడిహిప్పర్గ గ్రామం, మద్నూర్ మండలం. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచడం జరిగిందని మద్నూర్ ఎస్ఐ రాజు తెలిపారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ..ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, చిన్నారుల భద్రత విషయంలో తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలను అపరిచితులు లేదా ఇతరుల వద్ద నిర్లక్ష్యంగా వదిలివేయరాదని, ఎవరైనా అనుమానాస్పదంగా చిన్నారులతో సంచ రిస్తున్నట్లు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు






సమాచారం అందించాలని కోరారు. చిన్నారులపై జరిగే నేరాల విషయంలో జిల్లా పోలీసులు జీరో టాలరెన్స్ విధానంతో పనిచేస్తున్నారని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేవలం 24 గంటల్లోనే కేసును ఛేదించి, బాలికను సురక్షితంగా రక్షించిన బాన్సువాడ డీఎస్పీ పర్యవేక్షణలో పనిచేసిన మద్నూర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది, ప్రత్యేక దర్యాప్తు బృందం మరియు సాంకేతిక బృందాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు.

# కామారెడ్డి జిల్లాలో అంగన్? వాడీ పోస్టుల భర్తీకి అధికారులు నోటిఫికేషన్? విడుదల

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో అంగన్? వాడీ పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఈ మేరకు నోటిఫికేషన్? విడుదల చేసినట్లు జిల్లా సంక్షేమ అధికారి ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ పరిధిలోని బాన్సువాడ, దోమకొండ, కామారెడ్డి, మద్నూర్, ఎల్లారెడ్డి ఐసీడీఎస్ ప్రాజెక్టులతో పాటు గిరిజన ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న అంగన్?వాడీ టీచర్, సహాయకురాలి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. జిల్లాలో మొత్తం 190 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో అంగన్?వాడీ టీచర్ పోస్టులు 95, అంగన్?వాడీ సహాయకురాలి పోస్టులు 95 ఉన్నాయి. బాన్సువాడలో 46, దోమకొండలో 41, కామారెడ్డిలో 26, మద్నూర్ లో 35, ఎల్లారెడ్డిలో 42 పోస్టులు ఉన్నాయి. అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారణి తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ జూలై 9 నుంచి ప్రారంభమై జూలై 25 సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని ఆమె తెలిపారు. దరఖాస్తులు ప్ట్రజూ://ఌఎఌఫ్.స్త్ర.అఖఎ.ఖఅ వెబ్ సైట్ ద్వారా మాత్రమే స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని, హెల్పర్ పోస్టులకు 10వ తరగతి అర్హత సరిపోతుందని తెలిపారు. జూలై 1, 2026 నాటికి వయసు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా సంబంధిత అంగన్వాడీ కేంద్రానికి స్థానిక నివాసితులై ఉండాలన్నారు. ఎంపిక



ప్రక్రియలో ఇంటర్మీడియట్ మార్కులకు 70, ప్రత్యేక కేటగిరీలకు 20, ఇంటర్వ్యూకు 10 మార్కులు కేటాయించారని, ఎంపికైన అభ్యర్థులు జూలై 28 నుంచి ఆగస్టు 1 వరకు సంబంధిత ప్రాజెక్టు కార్యాలయంలో ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ నోటిఫికేషన్ రద్దు చేయడం లేదా మార్పుల అధికారం జిల్లా కలెక్టర్ కు ఉంటుందని పేర్కొన్నారు.

# ఏరియా ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**రూ.26 వేల కనీస వేతనం, రూ.25 లక్షల ప్రమాద బీమా, హెల్త్ కార్డులు, ఇఎస్ఐపిఎఫ్. సౌకర్యాలు కల్పించాలి**

**నీలగిరి వార్త వేములవాడ, ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్నప్పటికీ కార్మికులకు ఇప్పటికీ హెల్త్ కార్డులు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వారికి వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ఇఎస్ఐపిఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా గౌరవ సుప్రీంకోర్టు పేర్కొన్న “సమాన పనికి సమాన వేతనం” సూత్రాన్ని అమలు చేసి, కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలకు రూ. 26 వేల కనీస వేతనం చెల్లించాలని, రూ. 25 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ



సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారి హరీష్, మారవేణి మహేష్, శ్రీనివాస్, నాగరాజు, మౌనిక, మమత, కృష్ణవేణి, శారద, కళ, రాజేశ్వరి, రాజేష్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క దాడిలో ఐదుగురికి గాయాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ ఐదుగురు మహిళలపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చింది. ఈ ఘటన కామారెడ్డి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం కాలనీలో నడుచుకుంటూ వెళ్తున్న ఐదుగురు మహిళలపై పిచ్చికుక్క ఒక్కసారిగా దాడి చేసింది. ఈ దాడిలో రాజవ్వ, తిరుపతమ్మతో పాటు మరో ముగ్గురు మహిళలకు తల, కాళ్లు, చేతుల భాగాల్లో గాయాలయ్యాయి. కాలనీకి చెందిన తిరుపతమ్మ తన మనవడిని ఎత్తుకుని కిరాణా షాపుకు వెళ్తుండగా పిచ్చికుక్క ఆమెపైకి వచ్చింది. మనవడిని కాపాడే క్రమంలో తిరుపతమ్మ కిందపడిపోగా కుక్క ఆమె తల, తొడ భాగాలపై తీవ్రంగా కరిచింది. స్థానికులు గమనించి పిచ్చికుక్కను తరిమికొట్టారు. అదే సమయంలో నడుచుకుంటూ వెళ్తున్న రాజవ్వ, మరో ఇద్దరు మహిళలు, స్కూటీపై వెళ్తున్న మరో మహిళపై కూడా కుక్క దాడి చేసింది. గాయపడ్డ వారిని వెంటనే కాలనీవాసులు కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. కాలనీలో పిచ్చికుక్కల బెడద ఎక్కువగా ఉందని, రక్షణ కల్పించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఇదే అంశంపై గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వారు ఆరోపించారు.



# జూలై 13న జిల్లావ్యాప్తంగా నులిపురుగుల మాత్రల పంపిణీ

1.33 లక్షల మంది పిల్లలకు ఆల్బెండజోల్ వేయడమే లక్ష్యం: డీఎంహెచ్ఓ

డీఎంహెచ్ఓ డాక్టర్ జీ.ఎంజేలా అల్ఫ్రేడ్ ఒక ప్రకటనలో తెలిపారు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 13న 1 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ (నులిపురుగుల నివారణ) మాత్రలను పంపిణీ చేయనున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ జీ.ఎంజేలా అల్ఫ్రేడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1,33,695 మంది పిల్లలకు వీటిని అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ రోజు వేసుకోని వారికి జూలై 20న మాప్-అప్ డేలో ఇస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది ద్వారా ఈ మాత్రలు పంపిణీ చేస్తారన్నారు. 1-2 ఏళ్ల పిల్లలకు అర మాత్ర, 2-19 ఏళ్ల వారికి పూర్తి మాత్ర ఇస్తామని, వీటి వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు వస్తాయని, తల్లిదండ్రులు అపోహలు వీడి పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు వేయించాలని కోరారు. అలాగే చేతులు శుభ్రంగా కడుక్కోవడం, చెప్పులు ధరించడం, మరుగుదొడ్లను వాడడం వంటి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.

# 10వ వార్డులో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

గౌరవ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సహకారంతో 10వ వార్డ్ కౌన్సిలర్ సిరిగిరి సంగీత- శ్రీకాంత్ ల ప్రత్యేక చొరవతో బుధవారం వార్డులోని గోపు(వైభవ్) బాలరాజు ఇంటి వద్ద నుండి పంపరి అంజయ్య ఇంటి వరకు ఎన్పీడీసీఎల్ వారి ఆధ్వర్యంలో నాలుగు(4) నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని అక్కడి కాలనీవాసులు కొద్దిరోజుల క్రితం స్థానిక కౌన్సిలర్ సిరిగిరి సంగీత-శ్రీకాంత్ ల దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన వారు సమస్యను విప్ తో పాటు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో కౌన్సిలర్ అభ్యర్థనను స్వీకరించిన విప్ వార్డులో నూతన స్తంభాలను ఏర్పాటు చేయాల్సిందిగా ఎన్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు బుధవారం ఎన్పీడీసీఎల్ వారు నూతనంగా నాలుగు స్తంభాలను ఏర్పాటు చేసి వార్డు ప్రజల విద్యుత్ కష్టాలను తీర్చారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలు మాట్లాడుతూ సమస్య ఉందని తెలుపగానే వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన వార్డ్ కౌన్సిలర్ సంగీత-శ్రీకాంత్ లతో పాటు సహకరించిన విప్ ఆది శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.







# గాంధారి బేకరీ యూనిట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కలెక్టర్ బుధవారం నాడు గాంధారి గ్రామంలోని చిమన్ చావలి మహిళా సంఘం సభ్యురాలు అస్మా బేగం నిర్వహిస్తున్న బేకరీ యూనిట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా యూనిట్ నిర్వహణ, ఉత్పత్తి ప్రక్రియ, మార్కెటింగ్ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వ పథకాల సహకారంతో స్వయం ఉపాధిలో విజయవంతంగా ముందుకు సాగుతున్న మహిళా పారిశ్రామికవేత్తను అభినందించారు. ఇతర మహిళలు కూడా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. అస్మా బేగం బ్యాంకు రుణం ?3.00 లక్షలు, స్త్రీనిధి రుణం ?1.00 లక్ష, జజుఖీ (ాఎజూ) ద్వారా ?50,000 సహాయం పొందగా, మొత్తం ?4.50 లక్షల ఆర్థిక సహాయంతో బేకరీ వ్యాపారాన్ని ప్రారంభించారు. తనతో పాటుగా ఇంకా 4 సభ్యులకు జీవనోపాధి కల్పిస్తు వారికీ నెలకు 60 వేల రూపాయలును వేతనం చెల్లిచటం జరుగుతుంది. ప్రస్తుతం ఈ యూనిట్ ద్వారా అన్ని ఖర్చులు పోను , నెలకు సుమారు 60 నుండి 70 వేల వరకు లక్షల నికర లాభాన్ని ఆర్జిస్తున్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తూ ఆదర్శ మహిళా పారిశ్రామికవేత్తగా నిలిచారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న స్వయం ఉపాధి కార్యక్రమాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్, ఆర్డీవో ప్రభాకర్, డిపిఎం సాయిలు, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏపీఎం, స్త్రీ నిధి ఆర్ఎం తదితరులు పాల్గొన్నారు.





# మల్లికార్జున బేకరీని ప్రారంభించిన చల్మెడ

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 11వవార్డు రెండవ బైపాస్ రహదారిలో మల్లికార్జున బేకరీని బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బేకరీ యజమాని బత్తుల మహేందర్ యాదవ్ కు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఉండి వ్యాపారంలో బాగా రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. అనంతరం పట్టణ నాయకులతో కలిసి బేకరీని సందర్శించి కాసేపు ముచ్చటించారు. వారి వెంట సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, సీనియర్ నాయకులు గోస్కుల రవి, సత్యనారాయణరెడ్డి, పులి రాంబాబు, అంజద్ పాషా, ప్రేమ్ చారి, సందీప్, సంజీవ్, ఉమర్, అసద్, వకీల్, దేవరాజు, చిన్న జడల శ్రీనివాస్, పార్వతి మహేష్, తదితరులు ఉన్నారు.







# రూ.4 కోట్ల సీఎంఆర్ బియ్యం గోల్‌మాల్.. వీఆర్ఆర్ రైస్ మిల్లును సీజ్ చేయాలి: దండు వినోద్

కస్టమ్ మిల్డ్ రైస్ అక్రమాలపై తక్షణ విచారణ జరపాలని జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఫిర్యాదు

ప్రభుత్వానికి చేరని 1232 మెట్రిక్ టన్నుల బియ్యం.. మిల్లు యజమానులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు ఫిర్యాదు దండు వినోద్
ఖరీఫ్ సీజన్ 2024-25కు సంబంధించి ప్రభుత్వానికి అప్పగించాల్సిన కస్టమ్ మిల్డ్ రైస్ (జవీ=)లో భారీ అక్రమాలు జరిగాయని, సుమారు రూ.4 కోట్ల విలువైన బియ్యం పక్కదారి పట్టాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై తక్షణ విచారణ జరిపి, సదరు వీఆర్ఆర్ రైస్ మిల్లును సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా ఫిర్యాదు సమర్పించారు. పౌర సరఫరాల శాఖ (=వట. చీశీ. ఖీ4/81/2026, తేదీ: 18-06-2026) ద్వారా అందిన అధికారిక సమాచారాన్ని దండు వినోద్ ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రభుత్వం సదరు వీఆర్ఆర్ రైస్ మిల్లుకు 3,249.88 మెట్రిక్ టన్నుల ధాన్యమును కేటాయించగా, మిల్లు యజమాన్యం దానికి సమానంగా 2,177.420 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉందన్నారు. అయితే, ఇప్పటివరకు కేవలం 944.647 మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని, ఇంకా 1,232.773 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి ఉన్నట్లు స్పష్టమైందని తెలిపారు. ఈ పెండింగ్ బియ్యం విలువ బహిరంగ మార్కెట్లో దాదాపు రూ.4 కోట్ల వరకు ఉంటుందని, ఇది ముమ్మాటికీ ప్రజాధనాన్ని లూటీ చేయడమేనని మండిపడ్డారు. ఈ భారీ కుంభకోణంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వీఆర్ఆర్ రైస్ మిల్లుపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. మిల్లులో ఉన్న ధాన్యం, బియ్యం నిల్వలను అధికారులచే భౌతికంగా తనిఖీ చేయించాలని, ధాన్యం సేకరణ, రవాణా రికార్డులు, వెయ్‌బ్రిడ్జ్ రికార్డులు, స్టాక్, గేట్




తెలంగాణ రాజ్యాధికార
దండు వినోద్
రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు
Mobil
8-4-1/6 Sai Nagar Ver

To
The collector & District Magistrate
Rajanna Siricilla, 505 301

Subject: Complaint seeking immediate enuiry, physical verification & seizure of VRR R
against the owners for non delivery of Custom Milled Rice(CMR) under kharif marketi

Respected Madam

I am here to submit this complaint seeking your immediate intervention into the seriou
delivery of Custom Milled Rice (CMR) by VRR Rice Mill, Vemulawada, under the Kharif

I have received an information to my RTI application through Ref.No.F4/81/2026, dated
From your office, attaching the same for your reference

- Government allotted paddy: 3249.88 MT
- Equivalent CMR: 2177.420 MT
- CMR Delivered: 944.647 MT
- Balance CMR: 1232.773 MT

The above figures indicate that a huge quantity of Government CMR is allegedly yet to
pending quantity is estimated to be around 4 crore. Making this a matter of serious pu
immediate investigation,

In view of the above, I request you to:

- Immediately constitute an enquiry and inspection of VRR Rice Mill, Vemulawad
- Physical verify of the entire stock of paddy and CMR available
- Examine all procurement records, CMR delivery records, transport sheets, weig gate registers e-way bills etc
- If no stock available seize the mill and take legal action against owners

Kindly take necessary action. Thank You.

COLLECTOR OFFICE 08 JUL 2026 RAJANNA SIRICILLA DIST.

రిజిస్టర్లు మరియు ఈ-వే బిల్లులను సమగ్రంగా పరిశీలించాలని కోరారు. అక్రమాలు నిర్ధారణ అయిన వెంటనే మిల్లును సీజ్ చేసి, యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న మిల్లు యజమానులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, జిల్లా యంత్రాంగం పారదర్శకంగా, నిష్పాక్షికంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గజయంతి సందర్భంగా వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఇచ్చట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తుమ్ మధు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ పట్టణ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# డిప్యూటీ ఈవో భాస్కర శర్మకు ఘన వీడ్కోలు యాదాద్రి దేవస్థానానికి రిలీవ్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో డిప్యూటీ ఈవోగా డిప్యుటేషన్‌పై విధులు నిర్వహించిన భాస్కర శర్మ ని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు తిరిగి వారి మాతృ సంస్థ అయిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి రిలీవ్ చేశారు. దేవస్థానం ఈఓ ఎల్. రమాదేవి కమిషనర్ ఆదేశాల మేరకు అధికారిక రిలీవింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం భాస్కర శర్మ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారి తీర్థప్రసాదం, ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయంలోని మండపంలో స్వామివారి శేషవస్త్రం మరియు లడ్డూ ప్రసాదం ను ప్రోటోకాల్ అధికారి, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఎడ్ల శివసాయి అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, దేవస్థానం అధికారులు, ఉద్యోగులు పాల్గొని శ్రీ భాస్కర శర్మ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్ సేవలకు అభినందనలు తెలిపారు ఇచ్చట ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# 7వ కౌన్సిలర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఇటీవల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ ఏల్ల శ్రీనివాస్ తండ్రి రాజయ్య అకస్మాత్తుగా పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం కౌన్సిలర్ ఏల్ల శ్రీనివాస్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఇచ్చట మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ స్థానిక కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ పరిధిలోని తిప్పాపురం7వ వార్డు కౌన్సిలర్ ఏల్ల శ్రీనివాస్ కు పరామర్శ

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపురం7వ వార్డు కౌన్సిలర్ ఏల్ల శ్రీనివాస్ తండ్రి "ఏల్ల రాజయ్య" ఇటీవల పాము కాటుతో మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి కిషన్ రెడ్డి,రాకేష్, గుడిసె దేవరాజు తదితరులు..



# ప్రభుత్వం రిటైర్మెంట్ బకాయిలు ఏక మొత్తంలో చెల్లించాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రిటైర్మెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్ జనపాల వెంకటయ్యప్రభుత్వం రిటైర్మెంట్ బకాయిలను ఏక మొత్తంలో చెల్లించాలని, ఈరోజు జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జనపాల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికీ రాష్ట్రంలో రిటైర్మెంట్ బకాయిలు సకాలంలో రాకపోవడం వలన ఆవేదనతో 100కు పైగా రిటర్మెంట్ పెన్షనర్లు చనిపోయినారు . జనగాం జిల్లా ఇండస్ట్రియల్ ఏరియా లో రిటైర్మెంట్ బకాయిలు రాక ఆవేదనతో పగిడిపల్లి మల్లయ్య ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలాగా ఎంతోమంది ఆవేదనతో ఆగ్రహంతో రిటైర్మెంట్ ఎంప్లాయిస్ చనిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి ఆవేదనను ఆక్రందనను అర్థం చేసుకొని రిటైర్మెంట్ బకాయిలు ఏకమంతంగా చెల్లించి రిటైర్ ఉద్యోగుల మరణాలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం ప్రభుత్వంపై ఉంది. అందుకే తొందరగా రిటైర్మెంట్ బకాయిలు చెల్లించి ఇటువంటి మరణాల ఆపాలి. అని ఈరోజు హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ జనపాల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా లేట్ చేయకుండా . ఇప్పటికైనా ప్రభుత్వం రిటైర్మెంట్ బకాయిలు ఆర్డర్ ప్రకారం దశలవారీగా కాకుండా ,ఒకేసారి ఏక మొత్తంలో చెల్లించి ఉద్యోగులను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. రిటైర్మెంట్ బకాయిలు చెల్లించి రిటైర్ ఉద్యోగుల చావులను నివారించాలని రాష్ట్ర రిటైర్మెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# దాతలు వున్నా లేకున్నా ఆగని అన్నదాన సేవలు

### ఆకలి అనువారికింత అన్నం పెడదాము

### అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1915 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున టీ.టీ.డీ ధర్మశాల రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఎస్ఎస్వి స్కాన్ సెంటర్ వేములవాడ గారి సహకారంతో రేపు భీమేశ్వర ఆలయం వద్ద 150 మంది పేదలకు భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని అన్నదాన శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు








# ఈ నెల 18న స్పెషల్ లోక్ అదాలత్ రాజీ మార్గమే రాజమార్గం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల ఇరుపక్షాలకు సమయం, ఖర్చు ఆదా అవుతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పి.నీరజ అన్నారు. బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించబోయే 'స్పెషల్ లోక్ అదాలత్' కార్యక్రమంపై జిల్లా న్యాయవాదులు, బ్యాంకర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు చెక్ బౌన్స్ (ఎన్.ఐ. యాక్ట్) కేసుల త్వరితగతిన పరిష్కారం కోసం ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌ను ఈ నెల 18న, అలాగే నవంబర్ 21న నిర్వహించనున్నట్లు తెలిపారు.దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియ నుండి ఉపశమనం పొందేందుకు ఇరుపక్షాలకు ఇదొక మంచి అవకాశమని ఆమె పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని చెక్ బౌన్స్ కేసుల ఫిర్యాదుదారులు, ప్రత్యర్థులు, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, న్యాయవాదులు, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జి కుమారి మేఘన, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిట్టల మనోహర్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ సెక్రటరీ సి. హెచ్. వెంకటయ్య, పలువురు న్యాయవాదులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# 10వ రోజుకు చేరిన అధికారుల రిలే నిరాహార దీక్షలు

**కమాన్ పూర్ నీలగిరి వార్త జూలై 8.**

సింగరేణి సంస్థ రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని బుధవారం అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధనకై సిఎంఓఏఐ ఆర్జీ–3ఢ ఏపీఏ పరిధిలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు ఉధృతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారంనాటికి అధికారుల రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా 10వ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 8:25 గంటల నుంచే ఆర్జీ–3ఢ ఏపీఏ జీఎం ఆఫీస్ ఎదురుగా అధికారులు ఈ దీక్షా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రధానంగా అధికారుల జీతాల అప్డేషన్(పే –అప్గ్రేడేషన్) ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, అలాగే జీతంలో భాగమైన పెర్ఫార్మెన్ రిలేటెడ్ పే (పీఆర్పీ) చెల్లింపులను ఆలస్యం చేయకుండా, తదితర అధికారుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ దీక్షను నిర్వహించారు. ఈ రోజు జరిగిన రిలే నిరాహార దీక్షలో సీఎంవోఏఐ అర్జీ 3 ఢ ఏపీఏ అధికారులు కూర్చుని తమ నిరసనను వ్యక్తం చేశారు:– దీక్షలో పాల్గొన్న సింగరేణి అధికారులు సిహెచ్. బాల రాజు, సూపరింటెండిశీగ్ ఇంజినీర్ (ఈఢ ఎం), ఏఎల్పి ఏపిఏ. షేక్ కాలేషా, అడిషనల్ మేనేజర్ ఓ.సి.పి–2 సందుమల్ల ఉపేందర్ సూపరింటెండిశీగ్ ఇంజినీర్(ఈ ఢ ఏం), ఓసిపి–2. ఎల్ . రవి చంద్ర. సీనియర్ పర్సనల్ ఆఫీసర్, పర్సనల్ డిపార్ట్మెంట్ జిఎంఓ దొండేటి రఘుకుమార్ జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈఢ ఎం), ఓసిఎం–1. పిప్పారం రవీందర్, సర్వే ఆఫీసర్, ఓసిఎం–1.విజయ కుమార్ సోనీ, సీనియర్ అండర్ మేనేజర్, ఏ ఎల్ పి డి ఏపీఏ డోగ్రీ. అజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈఢ ఎం), ఏ.ఎల్పి ఏ.పి.ఏ – కంటే. శ్యామ్ సన్,సీనియర్ అండర్ మేనేజర్, ఏ ఎల్ పి డి ఏపీఏ – ఆడెపు ఫనింద్ర సాయి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్), జిఎంఓ



అర్జీ–3. ఉన్నారు.సీఎంవోఏఐ అర్జీ 3 ఢ ఏపీఏ అధ్యక్షులు కోల శ్రీనివాస్, సెక్రటరీ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అధికారుల దీర్ఘకాలిక సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని, పీఆర్పీ ని చెల్లింపులను జాప్యం లేకుండా, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో,, కె .నాగేశ్వరరావు , జిఎం ఏపీఏ, ఏ . ఉదయభాస్కర్, ఏరియా ఇంజినీర్ అర్జీ 3, శ్రీ ధూ ధూప్ సింగ్ ఏరియా ఇంజినీర్ ఏపి ఏ, రాజేంద్రకుమార్ డీజీఎం సివిల్ మరియు ఏరియాకు చెందిన పలువురు సింగరేణి అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలిపారు......

# పిహెచ్‌సి డాక్టర్ డిప్యుటేషన్‌ను రద్దు చేయాలి.

### కుల సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్.

**నీలగిరి వార్త :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గాఎజ)డాక్టర్ డిప్యుటీషన్ వెంటనే రద్దు చేయాలని కుల సంఘాల జేఏసీ జిల్లా రు.ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన డ్యూటీ డాక్టర్‌ను నిబంధనలకు విరుద్ధంగా డిప్యుటేషన్‌పై పంపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కుల సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.?మహా ముత్తారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు డ్యూటీ డాక్టర్లు పోస్టింగ్‌లో ఉన్నప్పటికీ, ఒక డాక్టర్ అధికారుల రికమండేషన్లు, పైరవీలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డిప్యుటేషన్‌పై వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ గ్రామీణ ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో పల్లెల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పీక కిరణ్ హెచ్చరించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఏజెన్సీ, వెనుకబడిన డాక్టర్లను పైరవీల పేరుతో జిదరు డాక్టర్ డిప్యుటేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆ డాక్టర్‌ను యధేచ్ఛలా చర్యలు తీసుకుని, స్థానిక ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా చూడాలని, లేనిపక్షంలో కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని పీక కిరణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ రామగిరి రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

